RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 12.01.2025 | సంపుటి : 11 సంచిక : 185 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

టికెట్ ధరల పెంపు నిర్ణయం

ఉపసంహరణ

'గేమ్ ఛేంజర్'కు వెసులుబాటు ఉత్తర్వులు రద్దు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి): 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరల పెంపు ఉత్తర్వులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. టికెట్ ధరల పెంపు విషయంలో ఈ సినిమాకు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకుంటున్నట్టు

మిగతా 2లో..

అల్లు అర్జున్‌కు

ఊరట

చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరునిబంధనను మినహాయించిన నాంపల్లి కోర్టు

విదేశాలకు వెళ్లేందుకూ అనుమతి

హైదరాబాద్(జనంసాక్షి): నాంపల్లి కోర్టులో హీరో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట హాజరుకావాలనే నిబంధనను కోర్టు మినహాయించింది. అలాగే విదేశాలకు వెళ్లేందుకు కూడా అనుమతించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు విచారణ నేపథ్యంలో ప్రతి

మిగతా 2లో..



డాలర్‌తో పోలిస్తే రూ. 86కు చేరిన విలువ

- ఆర్‌బీఐ జోక్యం చేసుకున్నా ఫలితం శూన్యం
- ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవు

న్యూఢిల్లీ(జనంసాక్షి): అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి రోజురోజుకూ బక్కచిక్కిపోతోంది. ఆర్‌బీఐ జోక్యం చేసుకున్నా విలువ పతనం ఆగడం లేదు. శుక్రవారం చరిత్రలోనే తొలిసారిగా 86.04 వద్ద ముగిసింది. ముగింపు, ఇంట్రాడేపరంగా ఇదే జీవనకాల కనిష్ఠ స్థాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి రోజురోజుకూ బక్కచిక్కిపోతోంది. ఆర్‌బీఐ జోక్యం చేసుకున్నా విలువ పతనం

మిగతా 2లో..

ఆందోళనకరంగా భారత ఆర్థిక వ్యవస్థ

2025లో బలహీనపడొచ్చు

ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టాలినా జార్జివా వెల్లడి

న్యూయార్క్(జనంసాక్షి): 2025లో భారత్ ఆర్థికవ్యవస్థ కొంచెం బలహీనమయ్యే అవకాశం ఉందని అంతరాజ్జతీయ ద్రవ్యనిధి సంస్థ ఎండీ క్రిస్టాలినా జార్జివా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని వ్యాఖ్యానించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె ఆర్థిక వృద్ధిపై మాట్లాడారు. స్థిరమైన ప్రపంచ వృద్ధి

మిగతా 2లో..

మోడీ సమాధానం చెప్పాలి

రూపాయి విలువ పతనంపై కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ ప్రియాంక

న్యూఢిల్లీ(జనంసాక్షి): అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై

మిగతా 2లో..



ప్రతిష్టాత్మకంగా న్యూ ఉస్మానియా ఆస్పత్రి

భవిష్యత్ అవసరాలు తీర్చేలా ఉండాలి • ఆ దిశగా చర్యలు చేపట్టండి

ఈ నెలాఖరులోగా శంకుస్థాపన • అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఈనెలాఖరులోగా కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి

లాభాల్లో సింగరేణి

రాష్ట్ర ప్రభుత్వానికి రూ.88.5 కోట్ల డివిడెండ్‌ను చెల్లించిన సింగరేణి కాలరీస్ 2లో

గ్రేటర్ హైదరాబాద్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు అధ్యయనం

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి 2లో

మద్యం కంపెనీలకు అనుమతుల్లో

పారదర్శకత

సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకు వచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే టీజీబీసీఎల్ కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని చెప్పారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో కట్టుదిట్టం గా ఉండాలని అప్రమత్తం చేశారు.

మిగతా 2లో..

ఐదుగురు యువకుల జలసమాధి

సరదా కోసం వచ్చి ప్రమాదవశాత్తు కొండపోచమ్మసాగర్‌లో పడి మృత్యువాత

- మృతులంతా హైదరాబాద్‌కు చెందిన వారే
- ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

సిద్దిపేట(జనంసాక్షి): సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మార్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారంతా స్నేహితులు కావడంతో సంక్రాంతి పండుగకు సెలవులు వచ్చేయడంతో ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేయాలని భావించారు. అందుకు వారు సిద్దిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌కు బయలుదేరారు. అక్కడా బాగా ఎంజాయ్ చేసేందుకు ఏడుగురు యువకులు తమ తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరారు. కానీ అదే వారికి చివరి చూపు అవుతుందని తల్లిదండ్రులు భావించలేదు. సరదాగా గడపడానికి వెళ్లిన వారి వెనకే మృత్యువు ఉందని గ్రహించలేకపోయారు. అనుకున్న విధంగా డ్యాం దగ్గరు చేరుకున్న ఆ ఏడుగురు యువకులు.. ఈత కొట్టాలని భావించారు. అంతా కలిసి డ్యాంలోకి

మిగతా 2లో..

26 నుంచే కొత్త రేషన్ కార్డులు అందిస్తాం

మంత్రి పొంగులేటి వెల్లడి

ఖమ్మం(జనంసాక్షి): కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. జనవరి 26 నుంచి పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని అన్నారు. గడచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని.. అభివృద్ధి జరగాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని

మిగతా 2లో..

రైతులకు ధరణి ఓ దరిద్రం

కాంగ్రెస్ రాకతో దానిపీడ వదిలింది • భూభారతితో సమస్యలకు చెక్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్గొండ(జనంసాక్షి): ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా భూ భారతి చట్టం రూపుదిద్దుకుంటుదన్నారు. భూ భారతిని గవర్నర్ కూడా ఆమోదించారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన ధరణి అమలు చేసిందని.. కనీస నిబంధనలు కూడా లేకుండా ధరణి అమలు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 15 లోగా భూ భారతి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని ఆశాభావం

వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు. త్వరలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేద కుటుంబాన్ని ఒక యూనిట్‌గా ఎంపిక చేస్తున్నామని అన్నారు. ఆ కుటుంబం తప్పని సరిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ఉండాలని.. అంతకుమించి నిబంధనలు ఏమీ ఉండవని చెప్పారు. భూ భారతి విషయంలో చాలా పకడ్బందీగా చర్యలు ఉంటాయని అన్నారు. ఏపీ వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన ఫిర్యాదులు ఆరోపణలపై శాఖా పరమైన విచారణ జరుగుతోందని చెప్పారు. 2025 భూ భారతి చట్టంలో ల్యాండ్ అప్పీలు అథారిటీని ప్రత్యేకంగా అమలు జరుపుతున్నామని చెప్పారు. సమగ్ర సర్వేపై త్వరలోనే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

మిగతా 2లో..

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

భువనగిరి భారాస కార్యాలయంపై

కాంగ్రెస్ శ్రేణుల దాడి

భువనగిరి(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై భారాస భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచెల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ భువనగిరిలోని భారాస కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. కంచెల రామకృష్ణారెడ్డి భువనగిరిలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని యువజన

మిగతా 2లో..

ఇందిరమ్మ రాజ్యమంటే

దాడులేనా?

ప్రశ్నిస్తే దౌర్జన్యాలు చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారింది: కేటీఆర్

వార్త 2లో

పార్టీ విధేయులకే పట్టం

- త్వరలోనే ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తాం
- సంక్రాంతి తరువాత మంత్రివర్గ విస్తరణపై స్పష్టత
- దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలిస్తున్నాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్‌రెడ్డి పేరు చాలా మంది చెప్పారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరి రిపోర్టు కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. పార్టీ నేతలందరూ వచ్చే 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని గట్టిగా హెచ్చరించారని చెప్పారు. ఈ నెలాఖరుకు పార్టీలో అన్ని కమిటీలు వేస్తామని, పనిచేసిన వారందరికీ పదవులు

మిగతా 2లో..

యూపీలో ప్రమాదం

రైల్వే స్టేషన్‌లో కూలిన పైకప్పు..

శిథిలాల కింద చిక్కుకున్న కూలీలు

కన్నౌజ్(జనంసాక్షి): ఉత్తరప్రదేశ్‌లో ప్రమాదం జరిగింది. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. ఇప్పటివరకు ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మిగతా 2లో..

మైనర్ క్రీడాకారిణిపై

అఘాయిత్యం

ఏకంగా 60 మందికిపైగా లైంగిక దాడి

వార్త 2లో

సీఎం అభ్యర్థిని ప్రకటించండి

భాజపాకు కేజ్రీవాల్ డిమాండ్

న్యూఢిల్లీ(జనంసాక్షి): దిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో ఆప్, భాజపా ఒకదానిపై ఒకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. ఈక్రమంలో తనకు ఉన్న సమాచారం ప్రకారం భాజపా సీఎం అభ్యర్థి రమేశ్ బిధూడీ అని ఆమ్‌ఆద్మీపార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇంతకుముందు దిల్లీ సీఎం ఆతిశీ కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు "మాకున్న సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. రెండుమూడు రోజుల్లో దీనిపై ప్రకటన రానుంది. సీఎం అభ్యర్థి అవుతున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు. దేశ రాజధాని విషయంలో ఆయన విజన్ ఏంటో చెప్పాలి. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన తర్వాత.. దిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై సీఎం

మిగతా 2లో..

ఆప్ ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి

తలపై బుల్లెట్‌గాయాలు

లుధియానా (జనంసాక్షి): పంజాబ్‌లోని లుధియానా వెస్ట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆప్ ఎమ్మెల్యే గుర్‌ప్రీత్ గోగీ (58) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎమ్మెల్యే గోగీకి శుక్రవారం అర్ధరాత్రి బుల్లెట్ గాయాలయ్యాయి.

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12.01.2025

మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

లాభాల్లో సింగరేణి

రాష్ట్ర ప్రభుత్వానికి రూ.88.5 కోట్ల డివిడెండ్‌ను చెల్లించిన సింగరేణి కాలరీస్

హైదరాబాద్(జనంసాక్షి): 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి కాలరీస్ రూ. 88.55 కోట్ల డివిడెండ్‌ను చెల్లించింది. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ డివిడెండ్ చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి అందజేశారు. సింగరేణి కాలరీస్ చెల్లింపు మూల ధనం(పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్) లో 10 శాతాన్ని డివిడెంట్‌గా చెల్లించాలని నిర్ణయించారు. ఈ మొత్తం సుమారు రూ.173 కోట్లు కాగా.. సింగరేణిలో 51 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వానికి ఇందులో నుంచి 88.55 కోట్ల రూపాయలను డివిడెండ్ చెల్లించింది. సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలు తీర్చుతూ లాభాలను ఆర్జిస్తూ కార్మికులకు లాభాల వాటా చెల్లించడమే కాకుండా ఏటా రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్‌లు చెల్లించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ధరల పెంపు నిర్ణయం ఉపసంహరణ

ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలు, అదనపు షోలకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. తెలంగాణలో ఇక నుంచి తెల్లవారుజామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సినిమాల స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని ఉత్తర్వుల్లో పేర్కొంది.

మైనర్ క్రీడాకారిణిపై అఘాయిత్యం

ఏకంగా 60 మందికి పైగా లైంగిక వేధింపులు

తిరువనంతపురం(జనంసాక్షి): కేరళ రాష్ట్రంలో దారుణం జరిగింది. మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపిందిబాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు 62 మందిని అనుమానితులుగా గుర్తించారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాధితురాలిని కౌన్సిలింగ్‌కు పంపించినట్లు పథనంథిట్ట ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఒక ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

అల్లు అర్జున్‌కు ఊరట

ఆదివారం పీఎస్ ముందు హాజరుకావాలని నాంపల్లి కోర్టు ఆయన్ను గతంలో ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా దీనికి మినహాయింపు ఇవ్వాలని అల్లు అర్జున్ కోర్టును కోరారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భారాస కార్యాలయంపై దాడి చేసి కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

ప్రతిష్టాత్మకంగా న్యూ ఉస్మానియా ఆస్పత్రి

ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు సీఎం. రోడ్లు, పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలన్నారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ, పార్క్ లాంటి సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

నూతన మద్యం కంపెనీలకు అనుమతుల్లో

పారదర్శకత

కొత్త కంపెనీల నుంచి అప్లికేషన్లకు తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజులు నిర్ణీత గడువు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, ఆ కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టాలని చెప్పారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ పాల్గొన్నారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. కంపెనీల ఒత్తిడి కి తలొగ్గేది లేదని, పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్ర తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరల ను పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హై కోర్ట్ రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

పతనమవుతున్న రూపాయి

ఆగడం లేదు. శుక్రవారం చరిత్రలోనే తొలిసారిగా 86.04 వద్ద ముగిసింది. ముగింపు, ఇంట్రాడేపరంగా ఇదే జీవనకాల కనిష్ఠ స్థాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఇబ్బందులు తప్పవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు దారితీయొచ్చు. విదేశాల్లో చదువు నిమిత్తం తమ పిల్లలను పంపిన కుటుంబాలకు ఆర్థికభారం విపరీతంగా పెరుగుతోంది. ఎగుమతులు అధికంగా చేసే ఐటీ, ఔషధ రంగాలకు మాత్రం సానుకూలమే.

ఆందోళనకరంగా భారత ఆర్థిక వ్యవస్థ

ఉన్నప్పటికీ భారత్ ఆర్థికవ్యవస్థ కొద్దిగా బలహీనపడే అవకాశం ఉందని తాను భావిస్తున్నట్లు క్రిస్టాలినా జార్జివా అన్నారు. అయితే ఈ విషయానికి సంబంధించి పూర్తి వివరాల్ని ఆమె వెల్లడించలేదు. ''ఆర్థికవృద్ధిలో మేం ఊహించిన దానికంటే అమెరికా కొంచెం మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. యూరోపియన్ యూనియన్ ప్రస్తుతం ఉన్న స్థాయికే పరిమితం కావచ్చు. భారత్ కొంచెం బలహీనపడొచ్చు. బ్రెజిల్ కొంత ఎక్కువ ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవచ్చు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన చైనాలో ద్రవ్యోల్బణం ఒత్తిడి, దేశీయ డిమాండ్.. తదితర సవాళ్లు కొనసాగే అవకాశం ఉంది" అని జార్జివా అన్నారు. ఈ ఏడాదిలో ఆర్థిక విధానాలు చాలా అనిశ్చితిగా ఉండే అవకాశం ఉందని ఐఎంఎఫ్ ఎండీ అంచనా వేశారు. అమెరికా తీసుకొనే విధానపరమైన చర్యలు, సుంకాలు, పన్నులపై నిర్ణయాలు, నియంత్రణ సడలింపులు, ప్రభుత్వ సామర్థ్యంపై ప్రపంచ దేశాలు చాలా ఆసక్తిగా ఉన్నాయన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

మోడీ సమాధానం చెప్పాలి

ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

ఐదురుగు యువకుల జలసమాధి

దిగారు.. ఇంతలో ఏం జరిగిందో తెలియదు ఒకరి ఒకరి తర్వాత డ్యాంలో పడి గల్లంతయ్యారు. వీరు మునిగిపోతున్నట్లు గుర్తించిన గత ఈతగాళ్లు వెంటనే రంగంలోకి దిగారు. కానీ అప్పటికే జరగాల్సి నష్టం జరిగిపోయింది. ముందుగా యువకులు గల్లంతయ్యారన్న విషయం తెలిసిన వెంటనే వారి కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. మొత్తం ఏడుగురు యువకుడు డ్యాంలో పడిపోగా.. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. మిగిలిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. వారి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు గజ ఈతగాళ్లు. వీరి మృతి విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సరదాగా వెళ్లిన తమ బిడ్డలు విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతం. యువకుల మృతి వార్త తెలిసి ముషీరాబాద్‌లోనూ విషాదఛాయలు అలముకున్నాయి. కాగా యువకుల గల్లంతు ఘటన పై సిఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

రైతులకు ధరణి ఓ దరిద్రం

59 జీఓ ద్వారా కోట్లాది రూపాయల విలువైన భూములు పిక్ షర్ట్‌లకు కట్టబెట్టే ప్రయత్నం చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 59 జీఓ పేరుతో జరిగిన దోపిడీని అడ్డుకుంటామని చెప్పారు. ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

26 నుంచే కొత్త రేషన్ కార్డులు అందిస్తాం

అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వం పీకల వరకు అప్పులు పెట్టిపోయినప్పటికీ జనవరి 26న రైతు భరోసా కూడా ఎకరాకు 15 వేలు ఇవ్వబోతున్నామని అన్నారు పొంగులేటి. భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు విడుతలుగా 12 వేలు కూడా ఆరోజే ఇవ్వాబోతున్నామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియమాలు పాటించకుండా కొండలకు,గుట్టలకు రైతుబందు ఇచ్చారని అన్నారు. కడుబీదవారికి మొదటి ప్రాధాన్యత గా ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని పొంగులేటి అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ప్రమాదం

యూపీలోని కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం రెండో అంతస్తులో ఉన్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్(గ్ర్ఱుంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలని సూచించారు.

ఆప్ ఎమ్మెల్యే అనుమానాస్పద మృతి

ఆసుపత్రికి తరలించేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన తలలో రెండు బుల్లెట్‌లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదవశాత్తూ తుపాకీ పేలినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డీసీపీ కుల్దీప్ సింగ్ చాహల్ పేర్కొన్నారు. 2022లో ఆప్ పార్టీలో చేరిన గోగీ.. లుథియానా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

గ్రేటర్ హైదరాబాద్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు అధ్యయనం

హైదరాబాద్ (జనంసాక్షి): గ్రేటర్ హైదరాబాద్ సిటీ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుకు అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. వివిధ దేశాల్లోని బెస్ట్ పాలసీని పరిశీలించి రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లోపల పూర్తిగా అండర్ గ్రౌండ్ కేబుల్ విధానాన్ని తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశంలోనే అత్యుత్తమ అండర్ గ్రౌండ్ కేబుల్ విధానాన్ని హైదరాబాద్ లో అమలు చేయాలని ముఖ్యమంత్రి తన ఆలోచనలను అధికారులతో పంచుకున్నారు. విద్యుత్ కేబుల్స్ తో పాటు అన్ని రకాల కేబుల్స్ కు అండర్ గ్రౌండ్ లోనే ఉండేలా వివిధ ప్రత్యమ్నాయాలు పరిశీలించాలని చెప్పారు. అండర్ గ్రౌండ్ కేబుల్ విధానం ద్వారా విద్యుత్ నష్టాలను తగ్గించడం తో పాటు విద్యుత్ చౌర్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ అంతరాయం వంటి సమస్యలను అధిగమించవచ్చని ముఖ్యమంత్రి వివరించారు. రాబోయే వేసవిలో విద్యుత్ సరఫరా కు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ అంతరాయం లేకుండా డిస్కంలు సన్నద్ధం గా ఉండాలని చెప్పారు శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖ పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జెన్ కో సీఎండీ సందీప్ సుల్తానియా , ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్,. డిస్కం సీఎండీలు ముషారఫ్, వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, టీజీ రెడ్కో ఎండీ అనీల, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత ఏడాది మార్చి లో రాష్ట్రంలో పీక్ డిమాండ్ 15623 మెగా వాట్లకు చేరిందని, ఈ సారి 16877 మెగావాట్ల కు చేరుతుందని అంచనా వేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గరిష్ఠ విద్యుత్ డిమాండ్ అంచనాకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా కు ప్రణాళిక చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయానికి, గృహ అవసరాలకు మార్చి నెలలో పీక్ విద్యుత్ డిమాండ్ ఉంటుందని , దానికి అనుగుణంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరిస్తున్నందున.. రోజు రోజుకు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు వచ్చినా వెంటనే సమీపంలోని మరో ఫీడర్ నుంచి ప్రత్యమ్నాయంగా సరఫరా చేసే వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని చెప్పారు. ఆదివాసీ గూడేలలో గృహాలకు సోలార్ విద్యుత్, సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు అటవీశాఖ, గిరిజన సంక్షేమం శాఖతోపాటు సంబంధిత శాఖలతో సమావేశమై వీలైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను రూపొందించాలన్నారు. పూర్తి నివేదిక ఆధారంగా ఆదివాసీ గూడేలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సోలార్ విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆఫీసు లు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాల పై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కు వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి చూపే కంపెనీ లను ఆహ్వానించి ఏ విధానం లో వారికి పనులను అప్పగించాలనే ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించాలన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. పరిగి వద్ద 400 కేవీ సబ్ స్టేషన్ మంజూరయినా పదేళ్లుగా పెండింగ్ లో ఉందని.. దానికి సంబంధించిన పురోగతి నివేదికను అందించాలని అధికారులకు ఆదేశించారు. గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మించనున్న నేపథ్యంలో స్టేడియం పక్కనే ఉన్న సబ్ స్టేషన్ ను మరోవైపు తరలించాలని సూచించారు. మరింత అదనపు సామర్థ్యం తో పూర్తిగా అధునాతన టెక్నాలజీతో ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యమంటే దాడులేనా?

హైదరాబాద్(జనంసాక్షి): యాదాద్రి భువనగిరి జిల్లా భారాస పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని ఆక్షేపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న భారాస కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ.. అరాచకాలకు చిరునామాగా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారాస కార్యకర్తలు, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని కేటీఆర్ హెచ్చరించారు. కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నేతలతో పాటు వారి వెనకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. "ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాడులు చేసే సంస్కృతిని ఎక్కువైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడి చేస్తే, ఆ పార్టీ నాయకులు భౌతికదాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం? ఇదేనా మీ ప్రజాపాలన?" అని హరీశ్ రావు ప్రశ్నించారు.

సమాచారాన్ని తొక్కిపెట్టాలనుకోవడం దారుణం : కేటీఆర్

సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టం కింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఒక నిర్మాణ సంస్థ చేసిన ఘోర తప్పిదాన్ని.. దేశ రక్షణకు సంబంధించిన సమాచార హక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరమని కేటీఆర్ ధ్వజమెత్తారు. మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే అని కేటీఆర్ పేర్కొన్నారు. సుంకిశాలలో మేఘా సంస్థ నిర్లక్ష్యం వల్ల రిటైనింగ్‌వాల్ కూలి రూ. 80 కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లింది. హైదరాబాద్‌లో పెరుగుతున్న తాగునీటి అవసరాలు తీర్చే సంకల్పానికి గండిపడింది. నిర్మాణ లోపం బయట పడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారు జంకుతోంది. సమాచారాన్ని దాచడం అంటే జరిగిన తప్పును ఒప్పుకున్నట్టే కదా అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించారు. తన జేబు సంస్థగా మార్చుకుని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నారు. బ్లాక్‌లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీశారు. ఇప్పటికైనా సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను మానుకోవాలని, సుంకిశాల ఘటనపై ప్రభుత్వం చేపట్టిన విచారణ నివేదికను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

పార్టీ విధేయులకే పట్టం

త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ఇస్తామని స్పష్టం చేశారు. పనిచేసిన నాయకులకే పదవులు వస్తాయన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీ ఈ నెలాఖరుకి పూర్తవుతుందని తెలిపారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ ఎప్పుడు ఉంటోందో తేల్చిచెప్పారు. అలాగే కాంగ్రెస్‌లో చేరికలు కూడా జోరుగా ఉంటాయన్నారు. గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించి ప్రకటన ఉంటుందని తెలిపారు. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ప్రకటించారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తున్నామని.. సంకాంత్రి తర్వాత చేరికలు ఉంటాయని వెల్లడించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్ర పక్షాలకు మద్దతు ఇస్తామన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని రెండు, మూడు రోజుల్లో ప్రకటిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, మాజీ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వెల్లడించారు. కాగా.. గత కొద్దినెలలుగా తెలంగాణ కేబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంతా భావించారు. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దలతో చర్చలు కూడా జరిపారు. డిసెంబర్‌లోనే మంత్రి వర్గ విస్తరణ ఖాయమని అప్పట్లో మంత్రులు కూడా ప్రకటనలు చేశారు. యితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా.. ఈ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ క్రమంలో రేవంత్ పర్యటన నేపథ

కొత్త పీఏసీఎస్‌ల ఏర్పాటుకు కసరత్తు

- తమ గ్రామాల్లో ఏర్పాటు చేయాలని పెరుగుతున్న ఒత్తిడి
- పాత విండోల నుంచి వివరాలు సేకరిస్తున్న సహకార శాఖ

వనపర్తి, జనవరి 10 (జనంసాక్షి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఫిబ్రవరిలో గడువు ముగుస్తున్న నేపథ్యంలో తెలంగాణ సర్కార్ కొత్త సింగిల్ విండోల ఏర్పాటుకు సిద్ధమైంది. గతంలో సరిగ్గా ఐదేళ్ళ క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా నూతనంగా ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ప్రక్రియ చేపట్టింది .అయితే సహకార సంఘాలకు, డీసీసీబీలకు వీలైనంత త్వరగా ఎన్నికలు జరపాలని కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో కొత్త సంఘాల ఏర్పాటును అప్పట్లో నిలివేశారు. ఐదేళ్ళ పదవీకాలం నిబంధనలతో పాలకవర్గాలు ఏర్పడడంతో మధ్యలో ఆయా సొసైటీలను కుదించడం చట్టపరంగా కుదరలేదు.అందుకే కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటును ప్రభుత్వాలు మానుకున్నాయి.కాగా తమ గ్రామాల్లో నూతన పీఏసీఎస్ లను ఏర్పాటు చేయించాలని సంబంధిత జిల్లాల మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలపై రాజకీయ నాయకులు రైతు సంఘాల ప్రతినిధులు ఒత్తిడి తెస్తున్నారు.

పెరగనున్న సహకార సొసైటీలు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచే సహకార సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సహకార సంఘాల సేవలు విస్తరిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా వ్యా ప్తంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించారు. ముందుగా ఆయా పీఏసీఎస్‌లు, ఎమ్మెల్యేల నుంచి ప్రతిపాదనలను స్వీకరించింది. జిల్లా నుంచి ప్రతిపాదనలు పంపాలని సహకారశాఖ అధికారులను కోరింది. దీంతో అధికారులు అదే పనిలో ఉన్నారు. ఇప్పటికే కొత్త సొసైటీలు కావాలని జిల్లాలో పలు మండలాల నుంచి వినతులు అందాయి. ఎమ్మెల్యేల అనుమతితో కొత్త సంఘాల జాబితాను సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి నివేదించనున్నారు.

సొసైటీల ద్వారా రైతులకు పలు సేవలు..

సొసైటీల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు రుణాలు కూడా అందిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు, ధాన్యం కొనుగోళ్లు, పంట రుణాల పంపిణీ, గిడ్డంగులు, పె ట్రోలు బంకులు, ఇతర కార్యక్రమాలు సైతం సొసైటీల ద్వారానే అమలవుతున్నాయి.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 2013 తర్వా త కొత్తగా వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు కాలేదు.ప్రస్తుతం డీసీసీబీ ద్వారా రుణాలు పొందే సొసైటీలు 78 ఉండగా, వివిధ కమర్షియల్ బ్యాంకులు ద్వారా ఆర్థిక లావా దేవీలు జరిపే సంఘాలు సీడెడ్ సొసైటీస్ 8 ఉన్నాయి .వీటన్నింటి పాలక వర్గాల పదవీకాలం వచ్చే ఫిబ్రవరి 15 వ తేదీన ముగియనుంది. ఇటీవల రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివి జన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పడినప్ప టికీ, సహకార సంఘాల విభజన మాత్రం జరగలేదు. ఒకే సొసైటీ రెండు మండలాల పరిధిలోకి రావడం, అలాగే ఎక్కువ గ్రామాలకు ఒకే సొసైటీ ఉండడంతో సరైన సేవలందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని చాలా రోజులుగా వినతులు రావడంతో ప్రభుత్వం ఇప్పుడు చర్యలు చేపట్టింది. జిల్లాలో నూతనంగా పలు సహకార సంఘా లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

విభజన చేయడమే...

కొత్త సొసైటీల ఏర్పాటు ప్రక్రియను చేపట్టిన సహకార శాఖ ఏవిధంగా ముందుకు వెళ్లాలనే దానిపై కసరత్తు చేస్తోంది. జిల్లాలో ఉన్న సంఘాలను విభజించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలా, లేదా కొత్త సభ్యులతో సంఘాలు ఏర్పాటు చేయాలా అనే కోణాల్లో ఆలోచన చేస్తున్నారు. అయితే ఉన్న వాటినే విభజన చేస్తారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. మండలానికి కనీసం రెండు కొత్త సొసైటీలు ఉండాలనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. జిల్లాలో 86 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా, కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని సహకార శాఖకు సుమారు 28 దరఖాస్తులు అందాయి. గ్రామాల నుంచి ఇబ్బందులు, అభ్యంతరాలు తలెత్తకుండా పరిశీలన చేస్తున్నారు. దాదాపుగా ఎమ్మెల్యేల సిఫార్సులతో అధికారులు ఫైనల్ చేసినవే కొత్త సొసైటీలుగా ఏర్పాటు కానున్నాయి. ఈ లోపే కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్త సొసైటీలు ఏర్పాటైతే తమకు సులభంగా సేవలు అందుతాయని రైతులు అంటున్నారు.

అంబేద్కర్ ఆశయాలను కనుమరుగు చేసేయత్నం

- మహాత్మా గాంధీజీ ముని మనవడు తుషార్ గాంధీ

అచ్చంపేట, జనవరి 11 (జనంసాక్షి) : ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ప్రతిబింబాలు ,ఆశయాలను కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతుందని, వారి ఆశయాలు ఆదర్శాలను అనుసరించి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ బాపు బాటలో సత్యశోధనా అనే కార్యక్రమం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ వ్యాప్తంగా 100 రోజులపాటు 1000 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకుముందు అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, సమావేశం నిర్వహించే ప్రాంగణానికి పాదయాత్రతో వెళ్లారు. ఈ సందర్భంగా తుషార్ గాంధీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల ప్రతిబింబాలు, ఆశయాలు ప్రజలకు చేరకుండా కనుమరుగు చేయాలనే కుట్ర జరుగుతుందని, అందుకు దేశ పౌరులు, దేశ ఔన్నత్యాన్ని గుర్తింపును కొనసాగించేలా మహనీయులు ఆశయాలు ఆదర్శాలను అనుసరించి ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వంద రోజులపాటు 1000 కిలోమీటర్ల మేరకు బాపు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు బాపు బాటలో సత్యశోధన యాత్రను నిర్వహించి నేటితరం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేలా కృషిచేసిన విజయ్ కుమార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నేటి తరం విద్యార్థులకు మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాల తోనే తెలియజేయడం కాకుండా నేరుగా విద్యార్థులతో చర్చించి వారిని మహనీయుల అడుగుజాడల్లో నడిచేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, ప్రధమంగా విజయ్ కుమార్ ఆ రకమైన బాధ్యతను తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల జయంతిలు, వర్ధంతి ల సమయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడమే కాకుండా భవిష్యత్ తరాలు , యువతి యువకులు,విద్యార్థులకు మహనీయుల ఆశయాలను వ్యాప్తింపచేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాంధీ, అంబేద్కర్ ల ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ ముందుకు తీసుకువెళ్లడం చాలా సంతోషం అన్నారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహనీయుల ఆదర్శాలను ముందుకు తీసుకు వెళ్తూ రాష్ట్రాన్ని విజయపతంలో నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. అచ్చంపేట పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసే మహాత్మా గాంధీ విగ్రహా ఆవిష్కరణకు తుషార్ గాంధీని ఆహ్వానించారు. మరోసారి నల్లమల్ల ప్రాంతాన్ని సందర్శించాలని ఎమ్మెల్యే సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విజయకుమార్, విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు, గాంధీ స్మారక నిధి జాతీయ కార్యదర్శి సంజయ్ సింగ, టీ షాట్ సీఈఓ వేణుగోపాల్ రెడ్డి, తెలంగాణ గాంధీ స్మారక నిధి అధ్యక్ష కార్యదర్శులు భూదానం సుబ్బారావు, కోదాటి రంగారావు, గాంధీ కింగ్ ఫౌండేషన్ సర్వోదయ ప్రసాద్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గున్న రాజేందర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి, పాదయాత్ర ఆహ్వానం కమిటీ కన్వీనర్ గార్లపాటి సుదర్శన్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మరియు కౌన్సిలర్లు, పాదయాత్ర కోఆర్డినేటర్స్ డాక్టర్ మురళీధర్, అబ్దుల్ హక్, నాగం రఘురాం రెడ్డి, అబ్దుల్ రహమాన్, భీంపల్లి శ్రీకాంత్, బడేసాబ్, ఎస్. శ్రీధర్, బ్రహ్మచారి, జీ.మురళీధర్ రావు, ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు సౌజన్య, జిల్లా నాటక సమాజాల సమైక్య అధ్యక్షులు ఆర్. సత్యం, గాంధేయవాదులు ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, చందా లింగయ్య, స్వామినాథన్, ఈదర గోపీచంద్, రామానుజ స్వామి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

సవరన్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

కరీంనగర్, జనవరి 11 (జనంసాక్షి) : తెలుగువారికి అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి మరో మూడు రోజుల్లో రానున్న నేపథ్యంలో స్థానిక కోతిరాంపూర్‌లోని సవరన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంబరాలు జరిపారు. సంక్రాంతి సంబరాలను విద్యార్థులు, పాఠశాల సిబ్బంది శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రతి విభాగంలోని రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని వంద మంది పైగా విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవరం సతీష్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

అసమర్థుల ఆఖరి అస్త్రమే హింస

- టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉపేంద్ర
- భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడికి ఖండన

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందని అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీల ఆఫీసులపై నాయకులపై ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఇది అనైతిక చర్యాని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పాలనను గాడిలో పెట్టకుండా ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి అభివృద్ధిని అటుకెక్కించి శాంతి భద్రతలను అమలు పరచకుండా ఈ రాష్ట్రంలో గుండా రాజ్యాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పెద్దల భావజాలాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ అధికార ప్రతినిధి మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర అన్నారు ఈ రకంగా దాడులు చేస్తూ కేసులు పెడుతూ పార్టీ కార్యకర్తలను రాజకీయ పార్టీలను నోరు మూపించలేరని అదే ధోరణి మేము కూడా అవలంబిస్తే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు ఏర్పడుతుందని శాంతియుతంగా మా నిరసనలను తెలియజేస్తూనే ప్రజల పక్షాన పోరాడుతామని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ కొరకు నిన్నటిదాకా కేసులు నేటి దాడులు ఎంచుకోవడం దుర్మార్గమని అసమర్థుల ఆఖరి అస్త్రమే హింస అని ఆయన అన్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని అదేవిధంగా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో టిఆర్ఎస్ కార్యకర్తలు ఇలాంటి దాడులను తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నదని వాటిని సరైన రీతిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు

దొంగతనం కేసులో నిందితుని అరెస్ట్

ఖానాపురం, జనవరి 11 (జనం సాక్షి) : ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన కల్లేపు వెంకట నారాయణ ఇంట్లో ఈ నెల మొదటి వారంలో దొంగతనం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఖానాపురం ఎస్ఐ రఘుపతి తెలిపారు. అశోక్ నగర్ జరిగిన దొంగతనం కేసులో నిందితుడు రాపోలు చింటూ ను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. 13 గ్రాముల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఆభరణాలు తస్కరించగా, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శనివారం ఖానాపూర్ బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అట్టి వ్యక్తినీ విచారించగా అతని పేరు రాపోలు చింటూ శ్రీను కొమ్మాల గ్రామం కాగా, ప్రస్తుతం వడ్డెర కాలనీ, నర్సంపేట లో నివసిస్తున్నట్లు తెలిపారు. నిందితుని విచారించగా అతని వద్ద నుండి 10, వేల నగదు, 32 తులాల వెండి ఆభరణాలు రికవరీ చేసి ,అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్సై రఘుపతి వివరించారు.

రాబోయే రోజుల్లో జూ పార్క్‌కు వైట్ టైగర్, లయన్స్ తీసుకువస్తాం

- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి) : రాబోయే రోజుల్లో వరంగల్ కాకతీయ జూ పార్కు కు వైట్ టైగర్, లయన్స్ ను తీసుకువస్తామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్,హాఫ్, బార్కింగ్ డీర్లను రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 'హంటర్ రోడ్డులోని వరంగల్ కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్ , హాఫ్ డీర్ , బార్కింగ్ డీర్ లను విడుదల చేసుకున్నాం..జూ లోకి వచ్చిన జంతువులతో మనం మమేకమైతే అవి ఆరోగ్యంగా ఉంటాయి. మీకు మానసిక ఒత్తిడి ఉంటే ఈ జూ లో వాకింగ్ చేయండిటైగర్ బోన్ లో నుండి బయటకు రాగానే ఆనందం వేసింది మన ఇంట్లోకి కొత్త వ్యక్తి వచ్చిన విధంగా ఉంది.రాబోయే రోజుల్లో వైట్ టైగర్ , సింహాలను కూడా తీసుకొస్తాం.. వాటిని కూడా త్వరలోనే తీసుకువస్తామన్నారు . సందర్శకుల సంఖ్యను పెంచుకుంటాం..హైదరాబాద్ తర్వాత పెద్ద జూ పార్క్ వరంగల్ లోని కాకతీయ జూ పార్క్ అని, ఇప్పటివరకు మీడియం జూ పార్కుగా ఉండేదని పేర్కొన్నారు. ప్రథమ శ్రేణి జూ పార్కుగా మార్చేందుకు కేంద్రం అనుమతి కోసం ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. కేంద్రం నుండి అనుమతి లభిస్తుందన్నారు. హైదరాబాద్ కి మించి ఇక్కడ జూ పార్క్ అభివృద్ధి చేసుకుందాం. జూ పార్కులో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. కోటి నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఫారెస్ట్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విలువైన వృక్షాలు ఉన్నాయని, జంతువులతో పాటు విలువైన వృక్ష సంపదను కాపాడుకోవాలన్నారు. వారం రోజులలో ప్రజా ప్రతినిధులు ఫారెస్ట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూ పార్క్ ను అభివృద్ధి చేసే విషయంలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎవరైనా పెంచుకునే వారు ఉన్నట్లయితే వారికి ఇచ్చే విధంగా అడాప్షన్ బ్రోచర్ ను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జూ పార్కును మరింత పెద్దదిగా చేసేందుకు ఈ స్థలం సరిపోనట్లయితే బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ విషయమై ఆలోచన చేసామని, దీనిపై కసరత్తు చేస్తున్నామని, సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. సైన్స్ ఫెయిర్ మాదిరిగా జూ పార్క్ లో ని జంతువుల లపై పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో టికెట్ ధరలలో కన్సెషన్ ఇవ్వడం, కొంతమందిని ఫ్రీగా చూపించడం వాలంటీర్ గా తీసుకోవాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కాకతీయ జూ పార్క్ ప్రత్యేకతను సంతరించుకునే విధంగా అన్ని విధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు.సిటీ మధ్యలో ఉన్న ఈ జూ పార్క్ బయటకి తరలించాలి 200 ఎకరాల స్థలం కేటాయించి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలి. నెలకు ఒకసారి డైరెక్టర్ విజిట్ చేయాలికొండా సురేఖ అటవీ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు ఈ జూ అభివృద్ధి చెందింది అని పేరు వస్తె నాకు సంతోషం..జూ లో 26 మూసి ఉన్న ఎన్ క్లోజర్ లు ఉన్నాయిస్కూల్ విద్యార్థులు ,ఫ్యామిలీ లు ఇక్కడికి వస్తున్నారు. సంవత్సరానికి 24 లక్షల ఆదాయం వస్తుందిఇక్కడ సీతాకోక చిలుక పార్క్ ఉంది550 వన్యప్రాణులను రక్షించడం జరిగిందిజూ లో జంతువులను దత్తత తోసుకోవడానికి అవకాశం ఉంటుంది..ఆ జంతువుకు అయ్యే ఖర్చు నెల నెల ఇవ్వాల్సి ఉంటుంది. సందర్శకులకు బ్యాటరీ వాహనాలు ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ ముఖ్యమైన రోజులు ప్రదర్శన ఉంటుంది.ప్రకృతి నీ ఎలా రక్షించాలి.. జీవలను ఎలా ప్రేమించాలి అని అవగాహన కల్పిస్తున్నాంజూ లో ప్లాస్టిక్ వాడకం లేదుజూ లో సీసీ రోడ్ల అభివృద్ధి చేస్త ఇక్కడ వృక్షాలను కాపాడుకుంటం.. కరీనా ,శంకర్ రెండూపులులు బయటకు వచ్చాయిస్కూల్ వాళ్ళకి డిస్కౌంట్ అందిస్తే ఆదాయం సందర్శకులు కూడా పెరుగుతారు.పూర్ ఫ్యామిలీస్ వచ్చిన వారిని పంపించండి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీఎఫ్ఓలు లావణ్య,, అనూజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాలమూరు డిండి ఎత్తిపోతల జలచౌర్యం ఆపేయాలి

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : పాలమూరు డిండి ఎత్తిపోతల జలచౌర్యం ఆపేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణా జన సమితి కార్యాలయంలో వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా అధ్యక్షతన మధ్యాహ్నం 1గంటకు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పాలమూరు కు హక్కుగా దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ప్రాజెక్టు కు దారిమళ్లించే ప్రయత్నాలు విడనాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి - కృష్ణా నదులను అనుసంధానం చేయాలనే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటా సాధించాలని, జూరాల కుడి కాలువను ఆధునీకరించాలని, చివరి ఆయకట్టు వరకు తుంగభద్ర జలాలు అందించే చర్యలు గైకొనాలని, సుంకేసుల స్థాయిలో ఆర్ డీ ఎస్ ఆధునీ కరించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు 12-1-2025 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత రౌండ్ టేబుల్ సమావేశనికి హాజరై కృష్ణా జలాల చౌర్యం పై గొంతెత్తి నినదించి మనకు జరుగుతున్న అన్యాయం ఎదుర్కోవడానికి సమాయత్తం కావడం కోసం కదలి రావాలని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థి, యువజన, రైతుకూలీ,మేధావులకు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా విజ్ఞప్తి చేశారు. ప్రెస్ మీట్లో తెలంగాణా రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గోపాల్, తెలంగాణా ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి స్వామి, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ. రహమతుల్లా పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘం నేతలు

నస్పూర్, జనవరి 11 (జనం సాక్షి): హైదరాబాదులోని ఎస్సీ,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని శ్రీరాంపూర్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.అనంతరం చైర్మన్ సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు,సెంట్రల్ ట్రెజరర్ జిమిడి మల్లేష్,శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్ కుమార్,బ్రాంచ్ సెక్రటరీ నక్క సుమన్, వివిధ ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు,సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేరస్తుడిగా శిక్షపడిన తొలి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

అమెరికా అధ్యక్షు పీఠం ఎక్కబోతున్న శుభ గడియలు సమీపిస్తున్న తరుణంలో అమెరికా ఫెడరల్ కోర్ట్ డోనాల్డ్ ట్రంప్ నేరం చేసిన దోషిగా ప్రకటించింది.ఇప్పుడు ఒక నేరస్థుడిగా శిక్ష పడిన డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా పదవీ స్వీకారం చేయబొతున్న మొదటి వ్యక్తిగా కూడా రికార్డు సృష్టించారు. 'హుష్ మనీ' కేసులో నేరారోపణలు ఎదుర్కొంటున్న ట్రంప్ కు అమెరికా కోర్టు దోషిగా నిర్ధారించింది. అయితే, అతడికి "షరతులు లేని విడుదల" శిక్ష విధించబడింది. అంటే, ప్రస్తుతం ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు తన ఆరోపణలకు దోషిగా తేలాడని అర్థం. కానీ జైలు శిక్షగానీ,జరిమానాగానీ విధించ లేదు. జనవరి 20వ తేదీన ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. అధ్యక్షుడికి శిక్ష నుంచి పూర్తి మినహాయింపు లభించినట్లైంది. అమెరికన్ ప్రెసిడెంట్ హెరీదాలో చట్టానికి అతీతంగా ఉండే వెసులుబాటు ఉంది కనుక ఈ శిక్షనుండి బయటపడ్డాడు. దోషిగా మాత్రం అతని జీవిత కాలంలో చెరిగి పోని ముద్రను పొందాడు.అయితే... దేశంలో అత్యున్నత పదవిని అధిరోహించే వ్యక్తిని దోషిగా నిర్ధారించి విధించే ఏకైక శిక్ష "బేషరతుగా విడుదల చేయడమే" అని న్యూయార్క్ న్యాయమూర్తి జౌన్ ఎం మర్చాన్ తీర్పును వెలువరించారు. "ఈ కోర్టుకు ఇంతకు ముందు ఎన్నడూ ఇంత ప్రత్యేకమైన మరియు అద్భుతమైన పరిస్థితులను ఎదుర్కోలేదు" అని న్యాయమూర్తి అన్నారు. ఈ కేసు వ్యవహారంలో 34 విధాలుగా నేరం చేసినట్లుగా ట్రంప్ పై అభియోగాలు మోపారు. అవన్నీ ఇప్పుడు కోర్టులో రుజువు అయ్యాయి. మామూలుగా అయితే ఈ నేరాలకు నాలుగేళ్ళు జైలు శిక్ష విధించాల్సి ఉంటుంది.దానితో పాటు భారీగా జరిమానా కానీ విధిస్తారు. కానీ మన దేశంలో లాగానే విచార జరపడం,శిక్ష విధించడానికి అసాధరణ జాప్యం జరిగింది. ఈ తీర్పు ట్రంప్ అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికలలో నామినేషన్ వేయకముందు వచ్చి ఉన్నా, లేదా కనీసం ఎన్నికల ఫలితాలు రాకముందు వచ్చి ఉన్నా అతను అమెరికా అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉండేది కాదు. శిక్ష అమలు అయి ఉండేది. ఇప్పుడు అమెరికాలోని అత్యున్నత పదవిని రాజ్యాంగం కాపాడుతుండడంతో, మాజీ అధ్యక్షుడికి "బేషరతుగా విడుదల" చేయడం తప్ప న్యాయమూర్తికి వేరే మార్గం లేదు. మరోవైపు తీర్పు ముందు.. వైట్ హౌజ్ లో మొట్టమొదటి నేరస్తుడు అనే అపఖ్యాతిని మూటకటుకోకుండా ఉండేందుకు ట్రంప్ తన శక్తిని, వనరుల్ని అన్నింటిని ఉపయోగించాడు. అయినా అమెరికా న్యాయస్థానంలో శిక్ష తప్పలేదు. మే 2024లో ట్రంప్ వ్యాపార రికార్డులను తప్పుదారి పట్టించారనే ఆరోపణలపై దోషిగా నిర్ధారించబడ్డాడు. ట్రంప్ ఓ నీలి చిత్రాల నటీమణి "స్మార్టీ డేనియల్స్" తో లైంగిక చర్యలకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఆమె బయట పెట్టకుండా 2016 లోఎన్నికల ప్రచార సమయంలో ఆమెకు 1,30,000 అమెరికా డాలర్లను (సుమారు మన ఇండియన్ కరెన్సీలో రూ.కోటి) లంచంగా చెల్లించినట్లు అభియోగాలు ఉన్నాయి. ఈ డబ్బు చెల్లింపులను కప్పిపుచ్చడానికి ఆయన తన వ్యాపార రికార్డులను, బ్యాంక్ ఎకౌంట్లను తారుమారు చేసి అవకతవకలకు పాల్పడ్డాడు.ఆ అభియోగాలు అన్నీ కోర్టులో రుజువైనా భౌతికంగా జేలు శిక్ష పడకుండా దేశాధ్యక్ష ఎన్నికల్లో అతని గెలుపు కాపాడింది.

డా.కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఓ యువత తెలుసుకో గెలుపు సత్యం

ఆవేశం ఆయుధంగా మార్చుకో
నీ భవితకు దిక్సూచిలా చేర్చుకో
నీపై వచ్చే నిందలు తాత్కాలికం
గెలిచి చూపించు నీ ఆధిపత్యం...

నిశ్శబ్దపు జీవిత గమనంలో
చప్పట్లతో అభినందనలు వస్తాయి
ఓడినోడి మాట సున్నా కింద లెక్క
గెలిచినోడి మాట వేదంతో సమానం...

సత్తువ నీకు సొంతం
శ్రమనే నీయొక్క బలం
వంటి నిండా రక్తముంది
సాధించే వయస్సు చెంత ఉంది.
తనువు రక్త మాంసం నీకొక సైన్యం
నింగిని శాసిస్తావు
సముద్రాన్ని ఈదుతావు
కొండను తొలిచి కోటలనే నిర్మిస్తావు...

ప్రయోగశాలలో నీ ఒక్క పదార్థం
అద్భుతాలను సృష్టించే రసాయనం
వేల కణాలతో పోటీపడి జన్మించావు
నీకు ఒకరు సాటి నిలిచేది ఎవరు..

విలుకాడి గురి లక్ష్యం వైపు
విజేత గురి గమ్యం చూపు
విజయం సాధిస్తే నింగిలో మెరుపు
ఇంట్లో అందరికీ అదే పండుగ..

నిత్య సాధన గెలుపు మంత్రం
ఆచరించు దానినే ప్రతినిత్యం
ఓ యువత తెలుసుకో గెలుపు సత్యం
పట్టుదలతో సాగిపో నిత్యం..

కొప్పుల ప్రసాద్
సంద్యాల
9885066235

అవినీతిని బయటపెడితే చంపేశారు

మన దేశంలో నిజాయితీ గల జర్నలిస్టులకు రక్షణ లేని పరిస్థితి ఉన్నది. స్వేచ్ఛగా గొంతు ఎత్తే, రాసే పరిస్థితి లేదు! హత్రస్‌లో ఒక దళిత యువతి ని దారుణంగా చెరిచి, హత్య చేసి, కుటుంబంకు కూడ శవం ఇవ్వకుండా రాజ్యం దహనం చేసిన సంఘటనను కవర్ చేయడానికి వెళ్లిన సిద్ధికప్పన్ అనే జర్నలిస్టును టెర్రరిస్ట్, దేశద్రోహి అంటూ సంవత్సరాల తరబడి జైల్లో పెట్టిన విషయం ఎలా మర్చిపోగలం.

యూపిలోనే అప్పటి హోమ్ సహాయ మంత్రి అజయ్ మిశ్రా ఆదేశం మేరకు నలుగురు రైతులు, ఒక జర్నలిస్ట్ ను తన వాహనం తో గుద్ది చంపిన విషయంను ఎలా మర్చిపోగలం, మాజీ కేంద్ర మంత్రి స్మిత ఇరానీని అమె నియోజకవర్గంలో హామీని విస్మరించి న విషయాన్ని ప్రశ్నించినందుకు ఒక టీవీ ఛానల్ నుంచి యాజమాన్యంకు చెప్పి మరీ తొలగించిన విషయం, ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా కొనగుతున్న పరిస్థితి, మొన్నటికి మొన్న సినీ నటుడు మోహన్ బాబు ఒక జర్నలిస్ట్ పై దాడి చేసి కొడతాడు.

ప్రతీ దినం ఎక్కడో కాడ..

ఇలా ప్రతీ రోజు ఎక్కడో ఒక కాడ జర్నలిస్ట్ లకు కష్టాలు తప్పడం లేదు. పేపర్‌లకు చందాలు, యాడ్లు, లైన్ అకౌంట్‌ల జీవితాలు దేశమంతా ఉన్నాయి. మీడియా లో కార్పొరేట్ లు, రాజకీయ నాయకులు ఎప్పుడు ప్రవేశించారో అప్పటి నుంచి మన దేశంలో తుమ్మితే ఓడిపోయే ఉద్యోగాలు కోల్పోయిన జర్నలిస్ట్‌ల ఉద్యోగాల సంఖ్య వేలల్లో ఉంది అంటే అతిషయోక్తి కాదు. జర్నలిస్ట్‌ల జీవితాలు కరువులో అధిక మాసం అయిపోయాయి.

దాడులతో పాటు అవమానాలు,లాంటివి నిజాయితీ గల జర్నలిస్ట్ లకు తప్పడం లేదు. ప్రపంచం లో జర్నలిస్ట్‌ల హత్యలు గత ఏడాది విపరీతం అయిపోయాయి. ఇజ్రాయిల్ ఏకపక్షం గా గజా మీద చేస్తున్న యుద్ధంలో పదుల సంఖ్యలో జర్నలిస్టులు హత్యకు గురి అయ్యారు. ఉక్రైన్, రష్యా యుద్ధం లోను భారీగా జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది(2024) మొత్తంగా 104 మంది జర్నలిస్ట్‌లు ప్రపంచంలో ప్రాణాలు కోల్పోయారు. 2023లో 129 మంది ప్రాణాలు కోల్పోయారు. 2023 అక్టోబర్7 నుంచి యుద్ధంలో 138 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆసియాలో 20 మంది ప్రాణాలు కోల్పోగా ఇందులో పాకిస్తాన్‌లో 6 గురు, బాంగ్లాదేశ్‌లో ఐదుగురు, భారత్‌లో నలుగురు ఉన్నారు. మొత్తం ప్రపంచంలో 520 మంది జైళ్లలో ఉన్న దాఖలాలు ఉన్నాయి. 2023 లో 427 మంది జైళ్లలో ఉన్నారు. 135 మంది హంగ్ కొంగ్ జైళ్లలో ఉన్నారు. చైనాకు చెందిన జర్నలిస్ట్‌లే ఎక్కువ ఉన్నారు. మన దేశంలోనూ ఇంకా జైళ్లలో ఉన్న జర్నలిస్ట్‌లు ఉన్నారు.

చత్తీస్‌గఢ్‌లో ముకేశ్ దారుణ హత్య

ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించని ముకేశ్ చంద్రకర్(30) అనే యువ జర్నలిస్ట్ దారుణ హత్యకు గురి అయి ఒక సెప్టిక్ ట్యాంకులో శవంగా మారి లభిస్తాడు. 120 కోట్ల రూపాయల రోడ్డు పనులు సక్రమంగా చేయలేదని సురేష్ అనే కాంట్రాక్టర్ అవినీతిని ముకేశ్ బయట పెడుతూ ఒక స్టోరీ చేసాడు. అంతే అతని మీద ఒత్తిడి పెరిగింది. దీనితో మాట్లాడే నెపం తో ముకేశ్ ను పిలిచి సురేష్ హత్య చేసాడు. ముకేశ్ స్థానికంగా బస్తర్ జంక్షన్ పేరిట ఒక యూట్యూబ్ ఛానల్ నడపడమే కాదు, ఎన్డిటీవీ కోసం కూడ పని చేస్తాడు. ఇతని అన్న కూడ జర్నలిస్ట్‌గా ఉన్నాడు.

ముకేశ్ గతంలో ఒక సిఆర్పిఎఫ్ జవానును నక్సల్స్ కిడ్నాప్ చేసినపుడు, ఇతర జర్నలిస్ట్ లతో కలిసి అతన్ని విడిపించడంలో కీలకంగా వ్యవహరించారు. ఆదివాసుల్లో ముకేశ్ కు మంచి పేరుంది. ఆదివాసీల సమస్యల మీద చాలా స్టోరీలు ముకేశ్ చేసాడు. లక్షకుపైగా ఆయన ఛానల్‌కు సబ్స్ క్రైబర్స్ ఉన్నారు. ఒక నిజాయితీ గల జర్నలిస్ట్ ను హత్య చేయించిన సురేష్ అనే గుత్తేదార్‌ను అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులు పెద్దఎత్తున వారం రోజులుగా ఆందోళన చేస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టడం, బెదిరించడం, ఇలా ప్రశ్నించే వారిని చంపడం మన దేశంలో సహజం అయిపోయింది. ముకేశ్ హంతకులను అరెస్ట్ చేసి శిక్షించాలి. జర్నలిస్ట్‌లకు రక్షణ కల్పించాలి.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

యువత సన్మార్గంలో సాగాలంటే...

జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం

గమ్యం స్థిరంగా ఉండాలి, మార్గం ఖచ్చితంగా నిర్ణయించుకోవాలి , ప్రయత్నం రాజీలేని ధోరణిలో సాగాలి,అపుడే విజయం మన సొంతమవుతుంది.ఇది వివేకానందుడు యువతను దృష్టిలో ఉంచుకొని అన్నటువంటి మాటలు.నేటి యువత దీనిని అలవర్చుకోవాలి. దేశ జనాభాలో సుమారు 50 శాతానికి పైగా యువత ఉంది. వారు తలుచుకుంటే దేనినైనా సాధించవచ్చు. దేశ అభివృద్ధిలో వారి యొక్క పాత్ర కీలకం.జాతీయ యువజన దినోత్సవం స్వీయ-క్రమశిక్షణ, బాధ్యత మరియు ఆధ్యాత్మిక వృద్ధి వంటి లక్షణాలను స్వీకరించడానికి యువకులను ప్రోత్సహిస్తుంది. వివేకానంద బోధనలను ప్రతిబింబించడం ద్వారా,ఈ రోజు దేశ నిర్మాణం, సమాజ పురోగతి మరియు ప్రపంచ శాంతిలో యువత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కేంద్ర ప్రభుత్వం 2025 నేషనల్ యూత్ ఫెస్టివల్ పునర్నిర్మాణం చేయాలని సంకల్పించింది.ఇది 100,000 మంది యువకులను నాయకత్వం మరియు పౌర జీవితంలో భాగస్వామ్యం చేయాలనే ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు.ప్రతి సంవత్సరం జనవరి 12 న మనదేశంలో జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు.ఇది దేశంలోని యువత సామర్థ్యాన్ని మరియు సహకారాన్ని గౌరవించే ఒక ముఖ్యమైన సందర్భం.స్వావలంబన, క్రమశిక్షణ, విద్య, దేశాభివృద్ధి విలువలపై తరతరాలుగా యువకులకు స్ఫూర్తినిచ్చిన వారి బోధనలు దేశంలోని అత్యంత ప్రభావవంతమైన తత్వవేత్తలు,ఆధ్యాత్మిక నాయకులు మరియు సంఘ సంస్కర్తలలో ఒకరైన స్వామి వివేకానంద జన్మదినాన్ని స్మరించుకోవడం వలన ఇది చాలా ముఖ్యమైనది. యువత కష్టపడి, స్వీయ క్రమశిక్షణ తో దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలరన్న వివేకానంద విశ్వాసం నేటికీ వర్తిస్తుంది.ప్రతి సంవత్సరం,జాతీయ యువజన దినోత్సవం యువతను ప్రభావితం చేసే ముఖ్యమైన సమస్యలను హైలైట్ చేయడానికి ఉద్దేశించిన థీమ్‌తో జ్ఞాపకం చేసుకుంటారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం, మానసిక, ఆరోగ్య అవగాహన, సుస్థిరత మరియు సాంకేతిక పురోగతులు వంటి ముఖ్యమైన అంశాలను జత చేసింది.యువతలో సాధారణ చెడు అలవాట్లు చూసినట్లయితే అధిక సమయం సెల్ ఫోన్ చూడడం,పెద్దలపట్ల,చిన్నలపట్ల, అగౌరవంగా కించపరిచి మాట్లాడడం,అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు అలవాటు పడడం,తరచుగా ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తీసుకోవడం,శారీరక శ్రమ లేకపోవడం, ఏ పని నైనా వాయిదా వేయడం,సరైన నిద్ర లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం,ధూమపానం, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసవ్వడం, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం,అధిక సోషల్ మీడియా వినియోగం, సమయపాలన పాటించకపోవడం ఇలా అనేక అలవాట్లకు నేటి యువత బానిస అవుతున్నారు. యువతి యువకుల్లో విచ్చలవిడితనం పెరిగిపోవడం, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించకపోవడం వల్ల ఇటువంటి దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయి. పిల్లలు ఏం చేస్తున్నారు,ఎక్కడికి వెళుతున్నారు, ఎటువంటి అలవాట్లను అలవర్చుకుంటున్నారనేటువంటి విషయాలను వారు గమనించడం లేదు.ప్రపంచం మొత్తం మీద జనాభాలో యువత శాతం ఎక్కువగా ఉంటుంది.అయితే యువత ఈ ప్రపంచంలో ఎదుర్కొంటున్న సమస్యలు చాలానే ఉన్నాయి.వాటిలో నిరుద్యోగం ఎంతో ముఖ్యమైనది. డిగ్రీ పట్టాలు చేతిలో ఉన్నా, ఉన్నత విద్యలు చదివినా ఉద్యోగ అవకాశాలు సరైనవిధంగా లేక మిగిలిపోతున్న యువత ఎందరో ఉన్నారు. వీటిని అధిగమించడానికి నేటి యువత తమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.నాణ్యమైన నిద్రను పొందడం, శారీరకంగా చురుకుగా ఉండటం,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉండటం సరైన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో చాలా దూరంగా ఉంటుంది.యువజనులలో నైపుణ్యాలను పెంచాలి.వాటి ద్వారా మరింత సంపన్నమైన,శాంతియుతమైన మరియు స్థిరమైన భవిష్యత్తు కోసం,యువత అభివృద్ధి చెందడానికీ,మార్పును సృష్టించేందుకు అవసరమైన నైపుణ్యాలు మరియు సాధనాలతో యువతను సన్నద్ధం చేయడంలో అందరూ చేతులు కలపాలి. యువత సన్మార్గంలో నడవడానికి ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో గురువులు అత్యంత ప్రధానమైనటువంటి భూమికను పోషించవలసినటువంటి అవసరం ఉంది.అప్పుడే యువత సరియైన మార్గంలో పయనిస్తారు.

డాక్టర్ మోటె చిరంజీవి,
సామాజిక వేత్త,విశ్లేషకులు
సెల్ : 9949194327

అక్షర శిల్పి అలిశెట్టి



వచన కవితకు వన్నెలు దిద్ది మినీ కవితల ద్వారా మెనీ భావాలను పలికించిన అభ్యుదయ కవి, ఆదర్శకవి, అరుదైన కవి అలిశెట్టి ప్రభాకర్. నా కవిత్వం బ్యాంకులో దాచే అక్షర లక్షలన్నీ అక్షరాలా మీకే అంటూ పుట్టినరోజు గిట్టిన కవి (12 - 01- 1954 ుు12 -01- 1993)అక్షర శిల్పి అలిశెట్టి. కుంచెను, కలాన్ని ఆయుధాలుగా మలుచుకున్న బతుకు సమరంలో అనారోగ్యం అతని చిదిమేస్తున్న అద్భుతమైన కవిత్వాన్ని ఆదర్శంగా అందించాడు. యువతను తన కవిత్వం ద్వారా కదిలించాడు. కరిగించాడు. కలం పట్టేలా చేశాడు.అందుకే యువతను ప్రభావితం చేసిన కవితా ప్రభాకరుడు అలిశెట్టి. కళ కళ కోసం కాదు సామాజిక ప్రయోజనం కోసం అని చెప్పి ఎర్రపావురాలు, మంటల జెండాలు, చురకలు,రక్త రేఖ, సంక్షోభగీతం, సిటీ లైఫ్, మరణం నా చివరి చరణం కాదు మొదలైన కవితా సంపుటాలు వెలువరించాడు. మొత్తం ఈ ఏడు సంపుటాలను అలిశెట్టి కుటుంబ సభ్యులు మిత్రబృందం కలిసి అలిశెట్టి ప్రభాకర్ కవిత పేరుతో 335 పుటలలో వెలువరించారు. అలిశెట్టి కవితలు, పత్రికల్లో పతాక శీర్షికలై పాఠకులను కట్టిపడేసేవి. ముఖ్యంగా ఆంధ్రజ్యోతిలో 1987 నుండి 2003 వరకు ఆయన రాసిన సిటీ లైఫ్ ఎంతోమంది పిటి లైఫ్ లకు అద్దం పట్టిందంటే అతిశయోక్తి కాదు. పాల్కురికి సోమన అన్నట్లు అల్పాక్షరంబుల అనల్పార్థ రచన అది. ఉదాహరణకు ఆకలి గురించి చెబుతూ కడుపులో పేగుల్ని కడు బాధాకరంగా దున్నే నాగలి ఆకలి అని అపూర్వంగా చెప్పారు. ఆకాశపు ఎడారిలో కాళ్లు తెగిన ఒంటరి ఒంటె ఉంది జాబిల్లి అని శ్రీశ్రీ అంటే అలిశెట్టి మరింత ముక్తా ఇస్తూ పేదరికాన్ని పరిహసించే ఆకాశపు చపాతి అన్నాడు. రైతును, రైతు భారాన్ని వర్ణిస్తూ ఈ దేశంలో రైతు సిలువను మోస్తున్న క్రీస్తు అన్నారు. గ్రామాలలో మకుటం లేని మహారాజులుగా వ్యవహరించి సాదాసీదా జనం బతుకుల్ని అల్లకల్లోలం చేసిన దొరలని ఈసడిస్తూ నువ్వు ఉరిమి చూసినప్పుడేమో, ఊరంతా పాలేరులే, వాళ్లే ఊరి నుంచి తరిమి కొడితే, నీ బతుకంతా పల్లేరులే అని హెచ్చరించాడు. అవినీతి, అక్రమాలు, స్వార్థ చింతన అధికమై ప్రజల బాగోగుల్ని పట్టించుకోని రాజకీయాల్ని ఎండగడుతూ కాసుకో/ కోసుకో, రాజకీయమా, ప్రజలు పనసతొ నలు, మీరు కత్తిమొనలు అని గట్టిగా చెప్పారు.నాణ్యమైన విద్య అందకపోవటం వల్ల యువత ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో కుమలడాన్ని గమనించి విద్యార్థుల ఎగుమతి, నిరుద్యోగుల దిగుమతి, చేయగల చదువుల రేవులు, యూనివర్సిటీలు అని ఎండగడతారు. పెరుగుతున్న నిత్యావసరాల ధరలు దృష్టిలో పెట్టుకొని చెయ్యి కందిపోతుంది, కందిపప్పు తాకకు, దవడ పేలిపోతుంది, ధరలేవి చెప్పకు అని ఎత్తి చూపారు. తాను ఎడారై మరెందరికో ఓయాసిసై అని వేశ్య దయనీయ స్థితిని చిత్రించాడు. వచన కవిత్వంలో మినీ కవిత్వం ఒక విప్లవం. వందలాది మంది కవుల ప్రభావితులై తర్వాతి కాలంలో అలిశెట్టి మార్గాన్ని అనుసరించారు. జీవితం యాంత్రికమై వేగవంతమైన తరుణంలో మినీ కవిత పాఠకులకు చలివేంద్రమైనది. కొందరినే కాల్చగలదు గన్, ఎందరినో మండిస్తుంది స్లోగన్ అటువంటి అక్షర క్షిపణులను సాహిత్య లోకానికి అందించిన వైతాళికుడు అలిశెట్టి.సినారె అన్నట్లు మినీ కవిత ఆయుస్సు, మెరుపు అంత, కానీ అది ప్రసరిస్తుంది, కాలమంత. అలా సార్వకాలికమైన, సార్వజనీనమైన, కవిత్వాన్ని సృష్టించి ఆ కవితా కాగడను జాతికి అందించిన క్రాంతి కవి, కళా రవి అలిశెట్టి ప్రభాకర్. ఆయన కవిత్వం భవిష్యత్ తరాలకు ఒక పాఠ్యగ్రంథం.

డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
9989148305

అక్షర క్షిపణి అలిశెట్టి..!

అక్షరాల ప్రజ్వలనం
చైతన్యాల ప్రభాతం
విప్లవాల ప్రభంజనం
పోరాటాల ప్రకంపనం
అతనే అభ్యుదయ కవి

కా. అలిశెట్టి ప్రభాకరుడు

దోపిడీ దారుల గుండెలకు
పెన్ గన్ను ఎక్కుపెట్టినవాడు
చురకత్తుల్లాంటి చురకలతో
బూర్జువ ఎద చీల్చినవాడు
అలతి...అలతి పదాలతో...
జన జాగృతం చేసినవాడు

"తనువు పుండై
ఒకరికి పండై "అంటూ
వేశ్య ఎత ఎత్తుకున్నవాడు
మరణం
నా చివరి చరణం కాదంటూ..."
ఆఖరి ఊపిరిలు ఆగే వరకు
కవిత్వాన్ని శాసించినవాడు
నిర్బంద నీడలు కమ్మినా
ఆకలి పక్షం నిల్చినవాడు
ధిక్కార జెండా ఎత్తినవాడు

ఉద్యమ మార్గం పట్టినవాడు
బతికింది కొద్ది రోజులైనా
చెరగని ముద్ర వేసినవాడు
సాహితీ లోకంలో...
అక్షర సూర్యుడై వెలిగే
అలిశెట్టి ప్రభాకరునికి
అక్షర రణ నీరాజనాలు
అరుణారుణ వందనాలు

కోడిగూటి తిరుపతి

సంక్రాంతి

పల్లెకు పోదాం
పండుగ చేసుకుందాం
సంక్రాంతి శోభ

భోగికి సిద్ధం
రోడ్లంతా నిర్మానుష్యం
నగర దుఃఖం

కోడి పందాలు
గెలుపు ఓటములు
జూద వినోదం

పిండి వంటలు
ఊగి తూగె ఆనందం
జనం పండుగ

హస్త నైపుణ్యం
ఇంటిముందు ముగ్గులు

కళ్ళు చెదరు

పంటల కాంతి
రైతుకు మనశ్శాంతి
జీవన క్రాంతి
అదే సంక్రాంతి

రేడియమ్
9291527757

హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు బాధ్యత సంపూర్ణంగా తీసుకుంటా..
- సర్వరోగ నివారిణి సబ్ ప్లాన్ చట్టం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నాగార్జునసాగర్, జనవరి 11 (జనంసాక్షి) : హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.గత వారంరోజులుగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రాజెక్టు హౌస్ లో ఏర్పాటుచేసిన ఆదివాసి, గిరిజన ప్రజా ప్రతినిధుల శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేదలకు జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబోతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటాను, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కి సంబంధించి తాను చీఫ్ విప్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరామని ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటంతోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతున్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు. ఐటీడీఏలను పునర్జీవింప చేస్తాం, వాటికి కావాల్సిన బడ్జెట్ కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ కల్పించి స్వయం ఉపాధిని కల్పిస్తాం అన్నారు. ఈ దేశ సంపద, వనరులు ఇక్కడి ప్రజలకే థామశా ప్రకారం అందాలి తప్ప కార్పోరేట్ శక్తులకు కాదు అన్నారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, రాజ్యాంగం ద్వారా సామాన్యులు పొందిన హక్కులను కాలరాసేందుకు కుట్ర జరుగుతుంది అన్నారు. రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది, రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాహుల్ గాంధీ నడుము బిగించారు సంవిధాన్ సమ్మేళన్ పేరిట ఆయన దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని వారు వేగంగా అడుగులు వేస్తున్నారు అంతే వేగంగా పార్టీ శ్రేణులు రాజ్యాంగ రక్షణకు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100% సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు అని అన్నారు. తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామన్నారు. పది సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలకు 22,500 కోట్లు ఖర్చుపెట్టి మొదటి దశలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్రంలో ఇల్లు నిర్మించనున్నామని అన్నారు. ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపాయలు జత చేసి ఆరు లక్షల వ్యయంతో ఇల్లు నిర్మించనున్నామని,ఈ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందించబోతున్నామన్నారు. సౌర శక్తి ఉత్పత్తికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు. నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ జనాభాకు తగ్గకుండా 10 శాతానికి తగ్గకుండా నిధుల కేటాయింపులు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారే తప్ప వాటికి మౌలిక సదుపాయాల కల్పన విషయాలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి తండాలో పంచాయతీ భవనం, స్కూల్ బిల్డింగ్, అంగన్ వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్నారు. వైద్యసదుపాయానికి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. 2029లో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీలు, గిరిజనులకు సముచిత స్థానం ఉంటుందన్నారు. రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బడుగులు బలహీన వర్గాల హక్కుల కోసం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివాసీలతో కాంగ్రెస్ పార్టీకి పేగుబంధం అన్నారు. వీరితో పాటు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మరియ నాయకులు పాల్గొన్నారు.

బ్రిటిష్ వారిపై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) : బ్రిటీష్ వారిపై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218వ జయంతి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, సంబంధిత వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ శ్రీనివాస్, వడ్డెర సంఘం నాయకులతో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన చరిత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. "1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని. కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని వడ్డే ఓబన్న. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను" అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తరచూ చోరీలతో రైతులు బెంబేలు

హత్నూర, జనవరి 11 (జనంసాక్షి) : మండలంలోని కాసాల గ్రామ శివారులో గల వ్యవసాయ బోరు బావుల వద్ద తరచుగా చోటు చేసుకుంటున్న దొంగతనాలతో రైతులు బెంబేలెత్తుతున్నారు.బోరు మోటార్ల కోసం బిగించిన స్టాటర్ డబ్బాలను,కేబుల్ తీగలను రాత్రి సమయాల్లో గుర్తు తెలియని దుండగులు తస్కరిస్తున్నారని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్టాటర్ డబ్బాలతో పాటు ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరాను నిలిపివేసి దానినుండి విలువైన సామాగ్రిని ఎత్తుకెళ్లి పోతున్నారని వారు తెలిపారు.రాత్రి పదింటి వరకు భద్రంగా ఉన్న స్టాటర్ డబ్బాలు తెల్లవారేసరికి మాయమవుతున్నాయన్నారు.

అభయహస్తంతో నేతన్నలకు ఉపాధి

- చైర్మన్ వర్కల అశోక్

జోగిపేట, జనవరి 11 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయహస్తం ద్వారా నేతన లకు ఉపాధి ,భరోసా లభించనుందని జోగిపేట చేనేత సహకార సంఘం చైర్మన్, వర్కల అశోక్ అన్నారు చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నందుకు చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేతన్నలకు ఎన్నో పథకాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నేతన్న భరోసా ద్వారా కార్మికులకు 18000 , 6000 ఉపాధి కల్పిస్తున్నారని ఇందులో భాగంగానే కార్మికుల క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని ఆయన కోరారు, అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన కార్మిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిమాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం నాయకులు దుర్గా రామ్ ,యాదగిరి, పులగం శ్రీనివాస్ ,లక్ష్మీ మల్లమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు సత్వర సేవలందించాలి

- అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం
- తట్టిఖానా సెక్షన్ పరిశీలన
- ట్యాంకర్ డెలివరీల్లో పెండెన్సీ లేకుండా చూడాలని సూచన

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : ఈ వేసవిలో జలమండలి వినియోగదారులకు సత్వర సేవలు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. తట్టిఖానా సెక్షన్‌ను ఆయన జలమండలి అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. వెయిటింగ్ పిరియడ్, పెండెన్సీ తగ్గించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వాటిని సమర్థంగా అమలు చేస్తే.. సకాలంలో వినియోగదారులకు ట్యాంకర్ డెలివరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. కమర్షియల్ విధానంలో ట్యాంకర్లు బుక్ చేసే.. హాస్టళ్లు, హాస్పిటల్స్, హోటల్స్, మాల్స్ తదితర వినియోగదారులతో అగ్రిమెంట్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. పగటి సమయంలో గృహ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా.. రాత్రి సమయంలో వీరికి ట్యాంకర్ డెలివరీ చేసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. తట్టిఖానా సెక్షన్‌లో ఇప్పటికే 20 ట్యాంకర్లతో దాదాపు 150 ట్రిప్పులను డెలివరీ చేస్తున్నారు. ఇదే డిమాండ్ కొనసాగితే ఏప్రిల్ నాటికి రోజూ 400 ట్రిప్పులు కావాలి. ఇప్పుడున్న ఫిల్లింగ్ స్టేషన్‌లోని ఫిల్లింగ్ పాయింట్స్ నిర్మాణ పద్ధతి వల్ల ఒక ట్యాంకర్ నింపడానికి 15 నిమిషాలు పడుతుంది. తగిన ఏర్పాట్లు చేయడం వల్ల ఈ ఫిల్లింగ్ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గించుకుంటే అనుకున్నదాని కంటే రెట్టింపు ట్రిప్పులు సరఫరా చేయవచ్చని అంచనా వేశారు. దీని వల్ల వెయిటింగ్ పిరియడ్, పెండెన్సీ తగ్గడంతో పాటు, ప్రజలకు సకాలంలో నీరు సరఫరా చేయవచ్చు. గతేడాది భూగర్భ జలాలు అడుగంటడంతో ఫిబ్రవరి నెలలో ట్యాంకర్లకు డిమాండ్ పెరగడం ప్రారంభమైంది. ఏప్రిల్ నెలలో డిమాండ్ తారస్థాయికి చేరి.. లక్షా 70 వేల ట్యాంకర్లు డెలివరీ చేసే పరిస్థితి వచ్చింది. ఈ సారి అలాంటి సమస్యలు రాకుండా.. తగిన ఏర్పాట్లు చేయనున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన

అచ్చంపేట, జనవరి 11 (జనంసాక్షి) : పట్టణంలోని జీతాలు ఇవ్వాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులు శనివారం ఆస్పత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా సిఐటి జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ పారిశుద్ధ మహిళా కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, పండుగకు కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా విధుల్లో చేరిన నాటి నుండి పీఎఫ్ నిధులను అకౌంట్లో జమ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వస్తున్న కనీసం వేతనాలు ఇవ్వకపోవడంతో ఎలా జరుపుకోవాలని కార్మికులు కాంట్రాక్టర్, ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు చెల్లించకపోతే 13.నుండి సమ్మెలోకి చేపడతామని హెచ్చరించారు. ఆసుపత్రి హెడ్ నర్స్‌కు సమ్మె పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటి నాయకులు రాములు, సయ్యద్, కార్మికులు కాశమ్మ, చెన్నమ్మ , పద్మ , గాయత్రి, సంధ్య, తిరుపతమ్మ, జయమ్మ, రేణుక ,చిట్టెమ్మ ,తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయ పోస్టులు మఖ్తల్ మండలానికి కేటాయించాలి

మక్తల్, జనవరి 11 (జనంసాక్షి) : మఖ్తల్ మండలం నుండి తొలగించి మద్దూరు మండలానికి షిఫ్ట్ చేయబడ్డ రెండు ఉపాధ్యాయ పోస్టులను వెంటనే మఖ్తల్ మండలంలో ఖాళీలు ఉన్న పాఠశాలలకు కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి పి ఆర్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి ఎల్లప్ప, జి బాబు లు ఎమ్మెల్యే ని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ముష్టిపల్లి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, పంచలింగాల పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ గణితం పోస్టులను జిల్లా విద్యాధికారి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని మఖ్తల్ మండలం రెండు ఎస్ఏ పోస్టులను మద్దూర్ మండలం దోరేపల్లి పాఠశాలకు అకారణంగా షిఫ్ట్ చేయడం జరిగిందని తెలిపారు. మఖ్తల్ మండలంలో ఇప్పటికే ఉపాధ్యాయుల కొరత చాలా ఎక్కువగా ఉండడం విద్యార్థులు నష్టపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా జిల్లా విద్యాధికారి తో మాట్లాడి అవసరమైనచో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత పిఆర్టియు టీయస్ 2025 నూతన సంవత్సర సంఘ డైరీని సభ్యులందరి సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, రామ్ కిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విదుర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ అందజేయాలి

మఖ్తల్, జనవరి 11 (జనంసాక్షి) : మక్తల్ పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం మక్తల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ 2024 సంవత్సరంలో దాదాపు 8 వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందారని తెలిపారు. వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ 4వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని, రిటైర్మెంట్ తర్వాత వారికి రావలసిన గ్రాట్యుటీ, జిపిఎఫ్, జిఎల్ఐ, సిపియు, సరెండర్ లీవ్స్, మొదలగు వాటిని ప్రభుత్వము చెల్లించ కుండా అనేక ఇబ్బందులకు చేస్తుందన్నారు. ప్రభుత్వము వెంటనే విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే నగదు రహిత ఆరోగ్య సేవలను అందించాలని, నూతన పిఆర్సి ని ప్రకటించాలని, విశ్రాంత ఉద్యోగులకు రావలసిన డిఏలను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మక్తల్ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణం కొరకు 400 గజాలు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పెన్షనర్స్ సంఘం క్యాలెండర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి. భాస్కర్, సూర్యప్రకాష్, సిద్ధి లింగయ్య, బి. సంజన, కృష్ణయ్య, సుజాత, విద్యావతి, నర్సమ్మ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, సయ్యద్ మౌలాలి, జనార్ధన్, సురేందర్, నర్సయ్య, తిప్పారెడ్డి, రాములు, కిష్టయ్య గౌడ్, జగదీష్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పథకాలకు సంబంధించిన జాబితాను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల నడిగడ్డ, జనవరి 11 (జనంసాక్షి)

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు.శనివారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ ఈనెల 16 నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఎ.ఓ. వీర భద్రప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు,ఆర్.ఐ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతి

చేర్యాల, జనవరి 11 (జనంసాక్షి) : చేర్యాల పట్టణంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల మండలంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. చేర్యాలలో దాదాపు 9 వందల విద్యార్థులు చేర్యాల పట్టణ, మండల కేంద్రంలో చదువుతున్నారని, హాస్టల్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అన్నారు. తక్షణమే ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు. చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే పల్లారేశ్వర్ రెడ్డి గారు కూడా హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాదూరి భరత్ కుమార్, డివిజన్ నాయకులు తాదూరు విక్రమ్, లెనిన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డబ్బాలు తొలగింపు

- జనంసాక్షి కథనంతో చర్యలు

రాజేంద్రనగర్, జనవరి 11 (జనంసాక్షి) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎర్రకుంట చెరువు వద్ద అక్రమ డబ్బాలను మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భారీ పోలీసుల మధ్య అక్రమ డబ్బాలను కూల్చి వేశారు. స్థానిక గ్రామస్తుల ఫిర్యాదుతో ఒకపక్క ఎర్రకుంట చెరువు అభివృద్ధి పనులు జరుగుతుంటే మరోపక్క అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన అక్రమ డబ్బాల తొలగించాలని గ్రామస్తులు పలుమార్లు కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనిపై నవంబర్ 3న జనం సాక్షి కథనంతో ఓ స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అండదండలతో శానిటేషన్ విభాగంలో అటెండర్‌గా దంపతులు అద్దెలు వసూలు చేస్తూ అక్రమ డబ్బాల మాటున డబ్బులు వసూలు అనే కథనంతో అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. దీనిపై ఎమ్మెల్యే, కమిషనర్ కూడా స్పందించి అక్రమ డబ్బాలను, ఎర్రగుంట చెరువు అభివృద్ధికి ఆటంకంగా మారకూడదని వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో ఎర్రగుంట చెరువు సుందరీకరణ అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకుంటున్న తరుణంలో అభివృద్ధికి ఆటంకంగా మారిన డబ్బాలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తొలగించారు. దీంతో స్థానిక గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోన్న కాంగ్రెస్ సర్కార్

- పరిపాలనపై దృష్టి పెట్టాలి కానీ కేసులపై కాదు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

నల్లగొండ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) : తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది..రైతు భరోసా15 వేల నుంచి12 వేలకు తగించారు.రుణమాఫీ సగమే చేశారని ఈ రెండింటిని అమలు చేయకుండా ప్రజల దృష్టి మల్లించేందుకు కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీందర్ కుమార్ అన్నారు.పట్టణంలోని జిల్లా కార్యాలయంలో జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య,కంచర్ల భూపాల్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకారుల సమావేశంలో రవీంద్ర కుమార్ మాట్లాడుతూ కెటిఆర్ ఈ ఫార్ములా పేరుతో కేసుల కుట్రలు చేస్తుందని,లగచర్ల, హైడ్రా, మూసి లాంటి అంశాల్లో ప్రజల పక్షాన కేటీఆర్ పోరాటాన్ని సహించలేక అక్రమ కేసులు పెడుతున్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసుల్లో ఇరికించాలని చూస్తున్నారని,మాజీ ఎమ్మెల్యేలతో సహా కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయాలని చుస్తునారని దుయ్యబట్టారు. సమగ్ర శిక్ష సిబ్బంది, ఆశా వర్కర్స్,అంగన్ వాడి సిబ్బంది, ఆటో వర్కర్స్ సమస్యలు సర్కార్‌కు పట్టడం లేదని, సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్ట్‌లు పెడితే కేసులు పెడుతున్నారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు సోషల్ మీడియా లో తప్పుడు ప్రకటనలను చేసింది ఇదే రేవంత్ రెడ్డి పార్టీ నేతలు కదా ప్రశ్నించారు. కలెక్టర్ల సదస్సులో హెచ్చరించడం ఏంటి ఏడాది కాలంగా సీఎం గా ఏం చేస్తున్నారు.కేటీఆర్ పై కక్ష్య పూరితంగా కేసులు,రేవంత్ రెడ్డి జైలుకు పోయాడు కాబట్టి నిన్ను పంపుతా అన్నట్లుగానే వ్యవహరిస్తున్నాడు.పరిపాలనపై దృష్టి పెట్టాలి కానీ కేసులపై కాదు.దేశంలోని తన విజన్ తో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి కేటీఆర్. అలాంటి కేటీఆర్ కోసమే అభిమానులు వస్తే తాజాగా కేసులు పెట్టడం దారుణమని ప్రజల దృష్టిని మల్లించేందుకు ఇలాంటి అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమన్నారు.నల్లగొండలో నేడు జరిగే కేటీఆర్ రైతు మహా ధర్నా పండగ ప్రయాణాలు, రహదారుల రద్దీ, పండగ వాతావరణం తదితర కారణాలతో ప్రస్తుతం వాయిదా వేస్తున్నామని, పండగ తర్వాత యధావిధిగా మహాధర్నా ఉంటుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్

నాయకులు సింగం రామ్మోహన్, మాజీ ఎంపీపీ కరీం పాషా,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్, నల్లగొండ, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవ రెడ్డి, దోటి శ్రీనివాస్, కౌన్సిలర్ మారగోని గణేష్, కో ఆప్షన్ సభ్యులు కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

పైవేట్ బస్సులపై ఆర్టిఏ అధికారుల కొరడా..

రాజేంద్రనగర్, జనవరి 10 (జనంసాక్షి) : నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ బస్సులపై హైదరాబాద్ ఈస్ట్ ఆర్టిఏ,రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్టిఏ అధికారులు దాడులు నిర్వహించారు. శనివారం ఆరాంఘర్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై రంగారెడ్డి జిల్లా ఆర్టిఏ డిప్యూటీ కమిషనర్ సదానంద ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏకకాలంలో బస్సులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ పై టికెట్ ధర రూ. 2000 ఉండగా రూ.5000, 6000 లు అధికంగా వసూళ్లు చేయడంపై మొత్తం 15 బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. ముఖ్యంగా టాక్స్ ఎఫ్‌సి, పేర్‌పై నే అధిక కేసులు నమోదు చేశామన్నారు. ఓఆర్ఆర్ పై కూడా బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు.

గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలి

- మంత్రి తుమ్మల
- నీటి వసతి గల రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ

చంద్రుగొండ (దమ్మపేట), జనవరి 11 (జనంసాక్షి) : గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రాష్ట్ర వ్యవసాయ చేనేత కో-ఆపరేటివ్ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం దమ్మపేట మండలంలో పూసుకుంట కట్కూరు గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణానికి ఏడు కోట్ల 18 లక్షలతో పనుల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల తో పాటు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని దానిలో భాగంగానే ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూసుకుంట, కట్కూరు గిరిజన గ్రామాలలో పర్యటించి అక్కడి వాతావరణ పరిస్థితులను గమనించి గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అధికారుల సూచనల ప్రకారం వ్యవసాయ రంగానికి మొదట ప్రాధాన్యత ఇచ్చి ఐటీడీఏ పరిధిలో ఎమ్మెల్యే జారి ఆదినారాయణ చేతులమీదుగా ఇటీవలే బోర్ వెల్స్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,ఎంపీ రామసాయం రఘురామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా మూడు హై లెవెల్ బ్రిడ్జిలు, నూతన బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామస్తులకు దుస్తులతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.

ముగ్గులు..భారత స్త్రీల హస్తకళకు ప్రతిబింబాలు...

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్. జనవరి 11 (జనంసాక్షి) : ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శనివారం సంక్రాంతి సంబరాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయన వివరించారు.ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎస్పీ సతీమణి అపర్ణ కుటుంబ సభ్యులతోపాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎస్పీ రావుల గిరిధర్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సతీమణి , అపర్ణ , డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ, కానిస్టేబుల్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగికి రెండోసారి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉద్యోగి అవార్డు

నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) : నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కు 108 అంబులెన్స్లో ఉత్తమ సేవలు అందించడంతో రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ఉద్యోగి అవార్డు దక్కింది. గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గావిధులు నిర్వహిస్తున్నాడు.తన విధి నిర్వహణలో భాగంగా రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో నవజాత శిశు వునురక్షించినందుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆరఐ తెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ ఖలీదు, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్చే అందుకోవడం జరిగింది.

రాష్ట్రస్థాయిలో రెండవసారి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, 108 జిల్లా అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వారి కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి

హత్నూర, జనవరి 11 (జనంసాక్షి) : బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ కార్మికులు శనివారం ఆందోళన చేపట్టారు.మండలంలోని బోర్పట్ల సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు గేటు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు.గత 5 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.

పాలమూరు, డిండి ఎత్తిపోతల జల చౌర్యం ఆపేయాలి

- పాలమూరు అధ్యయనం వేదిక గద్వాల జిల్లా కన్వీనర్ డాక్టర్ ఇక్బాల్ బాషా

గద్వాల నడిగడ్డ, జనవరి 11 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణా జన సమితి కార్యాలయంలో వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ. ఇక్బాల్ పాషా అధ్యక్షతన విలేకరుల సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇక్బాల్ పాషా మాట్లాడుతూ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పాలమూరు కు హక్కుగా దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ప్రాజెక్టు కు దారిమళ్లించే ప్రయత్నాలు విడనాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి - కృష్ణా నదులను అనుసంధానం చేయాలనే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల వాటా సాధించాలని, జూరాల కుడి కాలువను ఆధునీకరించాలని, చివరి ఆయకట్టు వరకు తుంగభద్ర జలాలు అందించే చర్యలు గైకొనాలని, సుంకేసుల స్థాయిలో ఆర్ డీ ఎస్ ఆధునీ కరించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడే ఆదివారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత రౌండ్ టేబుల్ సమావేశనికి హాజరై కృష్ణా జలాల చౌర్యం పై గొంతెత్తి నినదించి మనకు జరుగుతున్న అన్యాయం ఎదుర్కోవడానికి సమాయత్తం కావడం కోసం కదలి రావాలని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు,విద్యార్థి, యువజన, రైతుకూలీ, మేధావులకు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎండీ.

ఇక్బాల్ పాషా అన్నారు ఈ సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. గోపాల్, తెలంగాణా ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి స్వామి, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ. రహమతుల్లా పాల్గొన్నారు.

ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..!

- భూమి లేని రైతు కూలీలకు 12 వేలు
- కొత్త రేషన్ కార్డులు త్వరలో జారీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొన్నం వెల్లడి

హుస్నాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాల లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 330 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కుల పంపిణీ చేశారు. అంతకుముందు 1,2,14,16 వార్డులలో ప్రతి వార్డుకు 50 లక్షల తో సిసి రోడ్లు, మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 6 వ వార్డులో ఎల్లమ్మ చెరువు వద్ద 45 లక్షలతో మైనారిటీ లకు షాదిఖానా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కల్యాణ లక్ష్మి చెక్కులు మండల రెవెన్యూ అధికారులు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం అందించి,2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. ఆరోగ్య శ్రీ 5-10 లక్షలకు పెంచి, రాష్ట్రంలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా ఎకరాకు 12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. గుట్టలు, పుట్టలు, కొండలకు కాకుండా పంట వేసే యోగ్యం ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు,గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..కొత్త రేషన్ కార్డులు, మహిళా సంఘాల నుండి 600 బస్సులను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల తీసుకున్న వారు దుబారా చేయవద్దు పిల్లల చదువులకు ఉపయోగించాలన్నారు.330 చెక్కులకు మూడు కోట్ల ,ముప్పై లక్షల, 38 ,240 రూపాయలు చెక్కుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, కొంకటి నలినీ దేవి రవీందర్, బొజు రమాదేవి రవీందర్,చిత్తరి పద్మ, గోవిందు రవి, పున్న లావణ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు కున్సీ పాఠశాల విద్యార్థిని

కృష్ణ, జనవరి 11 (జనంసాక్షి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్ 14 బాలికల ఖో ఖో విభాగంలో కృష్ణ మండలం కున్సి గ్రామ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని తనుజ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సౌమ్య తెలిపారు.ఈ నెల పది నుంచి మహారాష్ట్రలోని కొల్లాపూర్ లో జరిగే జాతీయస్థాయి అండర్ 14 తెలంగాణ ఖోఖో జట్టు కు తనుజ ప్రాతినిధ్యం వహిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఖోఖో ఆటలో అసమాన్య ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన తనుజను పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. సంతోషి, ఎఎపిసి చైర్మన్ దీప, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, నరేందర్, రమేష్, ఖాసీం అలీ,ఉష, సౌమ్య, నర్సింహులు, భారతి, నాగేష్ మరియు కున్సీ, ఆలంపల్లి గ్రామ పెద్దలు, అభినందించారు. జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మన దేశం తరఫున ఆడే జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా అభిలాషించారు .

యాసంగికి నీళ్ళివ్వలేని అసమర్థ ప్రభుత్వం

వనపర్తి,జనవరి11 (జనంసాక్షి):

టెండర్లను పిలవకుండానే పనులు ప్రారంభిస్తరా

ఏడాది దాటినా ఎక్కడేసిన గొంగళి అక్కడే

సర్కార్ పై బీఆర్ఎస్ నేతల ధ్వజం

నదీ జలాలను ఒడిసిపట్టి భద్రం చేసుకోవడానికి చేతగాక , రైతాంగానికి యాసంగిలో సాగునీటిని ఇవ్వలేని అసమర్థ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పలువురు బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, మార్క్ ఫెడ్ స్టేట్ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడారు. కృష్ణా నదిపై నిర్మించిన రిజర్వాయర్ల నుంచి రబీ సీజన్ పంటలకు నీరివ్వకపోవడం మానవ తప్పిదమేనని అన్నారు. నవంబర్ వరకు కొనసాగిన వరద నీరు సముద్రం పాలవుతుంటే జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పట్టించుకోలేదన్నారు. యాసంగి సాగు నీరు నిలిపి రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కె.సి.ఆర్ హయాములో ఒక లక్ష 24వేల ఎకరాలకు వానకాలం,యాసంగికి నీళ్ళు ఇచ్చామని గుర్తు చేశారు.ముఖ్యమంత్రితో కలిపి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇద్దరు మంత్రులు సారధ్యం వహిస్తూ జిల్లా సాగు విస్తీర్ణం ఎంత, నీటి వాడకం ఎంత అవసరమనే అంచనాలు తెలియక పోవడం రైతుల సంక్షేమం పట్ల వారి బాధ్యతా రాహిత్యాన్ని తెలియజేస్తుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ఏడాది పాలనా అంతా అవినీతితో కొనసాగిందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన సబ్ స్టేషన్ల శంకుస్థాపనలు ఓ బూటకమని అన్నారు. వాటి మంజూరీ జీఓలు మాత్రమే వచ్చాయని, నిధులు విడుదల కాకుండా, టెండర్లను పిలవకుండానే పనులు ఎట్లా ప్రారంభిస్తారని ప్రశ్నించారు.వ్యవసాయ శాఖా మంత్రిగా అప్పట్లో ఉన్న సింగిరెడ్డి నిరంజన్ రెడి ముందు చూపుతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఎదుల రిజర్వాయర్,ఏలూరు రిజర్వాయర్ లను పూర్తి చేసి సాగు నీళ్ళు అందించారని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా మంత్రి జూపల్లితో పాటు క్యాబినెట్ ర్యాంకులో ఉన్న వారు ఇప్పటికైనా కళ్ళు తెరిచి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని,తాము చేసిన తప్పులను రైతులకు చెప్పి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలనలో కరెంట్ 7గంటలు మాత్రమే వచ్చేదని, ట్రాన్స్ ఫార్మర్స్ కాలిపోయి రైతులు కాలిపోయి,పాము కాట్లకు గురై మరణించే వారని, అటువంటిది కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తెలంగాణ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చి రైతులను కన్న బిడ్డలుగా కాపాడారని అన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అనాడు 24 గంటలు కరెంట్ వస్తలేదని మొత్తుకున్నారని, మరి మీ హాయంలో 24 గంటల కరెంట్ ఎందుకు ఇస్తలేరో ప్రజలకు జవాబు చెప్పాలని కోరారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తల్పనూర్, ఎదుల సబ్ స్టేషన్ లను మంజూరీ చేయించి, నిర్మాణాలను పూర్తి చేయించారని, పని చేస్తున్న వాటిని తిరిగి ప్రారంభించడాన్ని చూస్తే మంది పైసలతో మంగళహారతులు పాడినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని ఎక్కడ వేసినా గొంగడి అక్కడే ఉందని ఘాటుగా విమర్శించారు చేశారు. నిరంజన్ రెడ్డి హయాములో మంజూరైన రాజా గారి బంగ్లాలోని పాలిటెక్నిక్ మరమ్మతులు, జె.ఎన్.టి.యు, ఐ.టి టవర్, రోడ్ల విస్తరణ ఏడాది అయిన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కొత్త నిధుల ఊసులేదని, మాజీ మంత్రి మంజూరు చేయించిన బైపాస్,మార్కెట్ యార్డ్, ఐ.టి.టవర్ వంటివి పూర్తి చేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని , జి.ఓ 46 ఎత్తివేసి అర్హులైన అందరికీ ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యాగాల ఇస్తామని యువతను సియం మోసం చేశారని దుయ్యబట్టారు.పూర్తి స్థాయిలో రూ . 2 లక్షల రుణామాఫీచేయాలని, ఆసరా పింఛన్లు పెంచాలని, మహిళలు ఇస్తానన్న రూ. 2,500 కొత్తపింఛన్లు, పెళ్ళిళు చేసుకున్న అమ్మాయిలకు అదనంగా ఇస్తానన్న తులం బంగారం వెంటనే అందించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శ్రేణుల బీఆర్ఎస్ నాయకులు బి లక్ష్మయ్య పలుస రమేశ్ గౌడ్ పెండెం కురుమూర్తి,మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి గంధం పరంజ్యోతి,జగన్నాథం నాయుడు,వెంకటస్వామి, నందిమల్లఅశోక్, రాళ్ళ కృష్ణయ్య, దొడ్లరాములు, కె.మాణిక్యం,మాధవ్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గౌడ్ నాయక్, కుమార్ యాదవ్, చిట్యాల రాము, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థికి జాతీయ అవార్డు

కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి)

: స్థానిక కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.చెగువీర ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో అతిట్టమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. గోపీకృష్ణ తెలిపారు. చేగువీర తన గైడ్ లలిత్ మోహన్ సాహు ఆధ్వర్యంలో 2024 జనవరి 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని పోలేపల్లిలోని యస్. వి. కె. యం. ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో "సోలార్ పవర్ మల్టీ గ్రెయిన్ సెపరేటర్" అనే తన ఆవిష్కరణను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం 300 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా జాతీయ ప్రదర్శనలో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికవగా వారిలో చేగువీర ఒక్కరు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ , యన్.సి.ఇ.ఆర్.టి , డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, యస్ .సి.ఇ.ఆర్.టి, తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సహకారంతో నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్, జిల్లా కలెక్టర్ విజేంద్ర బోయి, యస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ రమేష్ లాంటి ప్రముఖుల చేతులమీదుగా చేగువీరన సర్టిఫికెట్, మెమెంటో అందుకున్నారు. ఇన్స్పైర్ అవార్డు మనక్ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సెప్టెంబర్ 2025 నెలలో న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తుంది. చేగువీర కెవిఆర్ఎస్ సొసైటీ నుండి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు 24 , తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ నుండి ఇంటింటా ఇన్నోవేటర్ అవార్డును కూడా అందుకున్నారు.

ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని చేగువీర, అతని గైడ్ లలిత్ మోహన్ సాహు ని పారమిత గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం .ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

చీకటి ఒప్పందం లేదంటారా?

కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి) :

కేసీఆర్ పై బిజెపి చిన్న కేసు కూడా పెట్టలేదెందుకు?

ఫార్ములా వన్ అవినీతిలో కేటీఆర్ పై ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కూట్లో రాయితీయనోడు, ఏట్లో రాయి తీస్తా అన్నట్టు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీరు ఉందని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసమే ఆయన నిత్యం ఊబలాట పడుతూ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, బండి సంజయ్ కుమార్ మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సుడా చైర్మన్ విమర్శించారు. నగరంలోని సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఇప్పటితో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిపై చిత్తశుద్ధితో విచారణ జరిపి ఉంటే నేడు రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసి ఉండేది కాదని దుయ్యబట్టారు. నాడు పిసిసి అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం లా మారిందని, కేంద్రం పరిధిలోని అనుమతులు ప్రాజెక్టులకు ఏవిధంగా వస్తున్నాయని ప్రశ్నిస్తే, కనీసం చీమ కుట్టినట్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి స్పందించలేదని, చిన్న లొట్ట పీస్ కేసును కూడా కేసీఆర్ పై పెట్టలేదని ఆరోపించారు. ఇటువంటి చరిత్ర గల బిజెపి నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా, ప్రజా పాలనతో ముందుకెళ్తుంటే, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని బయటికి తీసి, చిత్తశుద్ధితో ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ పై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉండి ఏం ఉద్ధరించారని చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, ఆర్న మల్లేశం, ఆకుల నర్సయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, జీడి రమేష్, దన్న సింగ్, మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

సంగారెడ్డి ప్రతినిధి , జనవరి11 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం ఐసీసీ మినీ సమావేశమందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో లబ్ధిదారు వివరాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు.నిజమైన లబ్ధిదారులు ఎంపికలు పారదర్శకత పాటించాలన్నారు.గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ ఆర్డీవోలు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిఎం కార్యాలయం ఎదుట కాంట్రాక్టు కార్మికుల ధర్నా

నస్పూర్, జనవరి 11, (జనంసాక్షి):

22 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

ప్రతి నెల 7వ తేదీన వేతనాలు చెల్లించాలి

కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి

శ్రీరాంపూర్ జిఎం కార్యాలయం ఎదుట శనివారం సాయంత్రం ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,22 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముష్కే సమ్మయ్య,రీజియన్ కార్యదర్శి అప్రోజ్ ఖాన్, బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ లు మాట్లాడారు.సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు,మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు.ఒకే కుటుంబం,ఒకే లక్ష్యం,ఒకే గమ్యం అని చెప్పుకునే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు.సెప్టెంబర్ 2022న కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున చేసిన సమ్మె సందర్భంగా యాజమాన్యంతో జరిగిన ఒప్పందాలను రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ ఒప్పందాలను అమలు చేయడం లేదన్నారు.కోల్ ఇండియాలో అమలవుతున్న హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో కూడా అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీన వేతనాలు చెల్లించాలని సర్కులర్ జారీ చేసినప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు.కాంటాక్ట్ కార్మికులకు తక్షణమే ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు.మైన్స్ ఆక్ట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు కనీస సౌకర్యాలైన లీవులు,సిక్కులు,పండగ సెలవులు మంజూరు చేయాలన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియాలలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జనరల్ మేనేజర్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రాచర్ల చంద్రమోహన్,సహాయ కార్యదర్శి చారి,కోశాధికారి పల్లె సత్యం,కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

పాప కోసం.. పోలీసుల ప్రయాసలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి)

ఏడు బృందాలతో తనిఖీలు

వేల సీసీ కెమెరా పుటేజీల తనిఖీలు

జిల్లా పోలీసులను అభినందిస్తున్న ప్రజలు

నాలుగేళ్ల పాప మతిస్థిమితం లేని అమ్మతో వేములవాడ రాజన్న గుడికి వచ్చి మాయా లేడీలు చెప్పిన మాటలను నమ్మి వారే తన అమ్మ అనుకొని వారితో వేలు పట్టుకుని నడిచింది.ఇంకేముంది ఆ మాయ లేడీలు చిన్నారి అద్విత(4) ను కిడ్నాప్ చేశారు. మతిస్థిమితం లేని అమ్మ తన కూతురు జాడ గురించి ఏమీ పట్టనట్టు రాజన్న ఆలయ పరిసరాలలో సంచరించింది. ఇదే క్రమంలో వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లికి చెందిన పుట్టినింటి వాళ్ళు తల్లి కూతుర్ల గురించి వాకాబు చేయడం మొదలుపెట్టారు. దేవుడి మొక్కుల కోసం వచ్చిన ఆ ఊరి వాళ్ళు తల్లి కూతుర్లు రాజన్న ఆలయ పరిసరాల్లో కనిపించారని చెప్పడంతో ఇరువురిని రక్షించేందుకు ఆలయానికి చేరుకున్నారు. ఎలాగోలా మతిస్థిమితం లేని అమ్మను పట్టుకోగలిగారు. చిన్నారి అద్విత ఏది అని అడిగితే తనకేమీ తెలియదనడంతో అసలు ఏం జరిగిందన్న విషయంపై వారిలో ఆందోళన మొదలైంది. తెలిసిన వారిని చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశీలించిన చిన్నారి ఆచూకి లభించలేదు. పాపను పట్టుకోవడం ఇక పోలీసులతోనే సాధ్యమని నమ్మిన కుటుంబీకులు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో డిసెంబర్ 26 న పాప మిస్సింగ్ కేసు నమోదు చేయించారు.

మొదలైన పోలీసుల దర్యాప్తు

కిడ్నాప్ కు గురైన పాప అద్విత మేనమామ గంగ స్వామి తెలిపిన వివరాలతో రాజన్న ఆలయ పరిసరాలతో పాటు వేములవాడలోని సిసి ఫుటేజ్ లన్ని పోలీసులు జల్లెడ వేశారు. ఒక ముగ్గురు మహిళలు చిన్నారిని వేలు పట్టి తీసుకు వెళు తున్నట్లు సిసి ఫుటేజ్ బహిర్గతమైంది. ఆ సమాచారాన్ని జిల్లాలోని సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేశారు. రోజులు గడిచే కొద్దీ పాప ఆచూకీ దొరకకపోవడంతో సమస్య మరింత జటిలమవుతుందన్న ఆలోచనతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చిన్నారి అద్వితను అమ్మ ఒడికి చేర్చాలని సంకల్పించారు. ఇక ప్రత్యేక ప్రణాళిక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ముందుకెళ్లారు.

ఏడు ప్రత్యేక బృందాలు తనిఖీ

అద్విత ఆచూకీ కోసం జిల్లా పోలీసు ఉన్నతాధికారి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఏడు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి జిల్లా పరిసర జిల్లాలతో పాటు మరింత సుదూర జిల్లాలోనూ విస్తృత తనిఖీలు చేస్తూ సీసీ పుటేజీల ఆధారంగా ముందుకెళ్లాలన్న ఆదేశాలను వారికి జారీ చేశారు. ఉన్నతాధికారి ఆదేశాలతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసు అధికారులకు మహబూబాబాద్ జిల్లాలో అద్విత ఆచూకీ ఉన్నట్లు ఆ ప్రాంతానికి చెందిన ఉప సర్పంచ్ సమాచారం ఇచ్చారు. దీనితో బాలికను కిడ్నాప్ చేసిన ముగ్గురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకొని అద్వితను అమ్మ ఒడికి చేర్చారు.పది రోజులపాటు అహర్నిశలు శ్రమిస్తే అద్విత ఎలాంటి అపాయం లేకుండా అమ్మ ఒడికి చేరడం నూతన సంవత్సరంలో పోలీసులు ఉన్నది ప్రజల శ్రేయస్సు కోసమే అని పాప కిడ్నాప్ ను చేదించడంలో పనిచేసిన పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

జిల్లాలో పోలీసులపై ప్రశంసలు

నాలుగేళ్ల చిన్నారే కదా అని జిల్లా పోలీసులు కిడ్నాప్ ను సీరియస్ గా తీసుకోకుంటే అద్విత అవస్థల పాలయ్యేదని, చిన్నారిని రక్షించేందుకు జిల్లా పోలీసులు చేసిన పది రోజుల శ్రమపై జిల్లా ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. సామాజిక మాధ్యమాల్లో శభాష్ పోలీస్ అంటూ పేర్కొన్నారు. 2024 ముగింపు సమయంలో నకిలీ సర్టిఫికెట్ల బాగోతాన్ని బహిర్గతం చేసిన పోలీసులు అదే స్పీడ్ తో కిడ్నాపర్లను చెరసాలకు పంపించడం జిల్లా పోలీస్ ల సక్సెస్ఫుల్ పనితీరుకు నిదర్శనం అంటూ ప్రజలు కితాబిస్తున్నారు. జిల్లాలో గత ఏడాది నుండి ఇప్పటివరకు 25 కిడ్నాప్ కేసులు నమోదవగా 18 కేసులను చేదించినట్లు పోలీస్ శాఖ అధికారిక గణాంకాలు ఉన్నాయి.

సాంకేతిక పరిజ్ఞానంతోనే కిడ్నాప్ చేదించాం : అఖిల్ మహాజన్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ

సాధారణ రీతిలో అయితే చిన్నారి అద్వితను పట్టుకోవడం మరింత ఆలస్యం అయ్యేది. కిడ్నాపర్లు వచ్చిన రూటు నుండి ఉన్న వేలాది సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆచూకీ క్రమక్రమంగా దొరికింది. అందుకే ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు తమ వ్యాపార, గృహ సముదాయాల్లో ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నాం. రాజన్న ఆలయానికి భక్తుల రద్దీ క్రమంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో క్వాలిటీ గా ఉన్న సీసీ కెమెరాలు శివరాత్రి జాతర లోగా వాటినీ ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను గుర్తు చేశామన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12 జనవరి 2025

రైతుకు సాయం.. దేశ సౌభాగ్యానికి సహకారం..

- రైతుభరోసా అమలు చేతగాక రైతుల మీద నిందలు
- మాజీ వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, జనవరి 11 (జనంసాక్షి) : రైతుకు సాయం చేయడమంటే ఆ కుటుంబానికే కాదని, దేశ సౌభాగ్యానికి చేయూతను అందించినట్లని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి అన్నారు .రైతుబంధు రూ.25 వేల కోట్లు వృథా అని ఆరోపించి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారని, మరి ఏడాదిలో ఆ ఉపసంఘం ఏం తేల్చిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.సీఎం స్వగ్రామంలో అనర్హులకు రైతుబంధు అందిందని నిరూపిస్తారా లేదా ఉప ముఖ్యమంత్రి స్వగ్రామంలో అనర్హులకు రైతుబంధు అందిందని నిరూపిస్తారా అంటూ ప్రశ్నించారు.ప్రభుత్వం వద్ద అన్ని లెక్కలు ఉన్నాయి. మరి ఎందుకు బయట పెట్టడం లేదని, రైతుభరోసా అమలు చేయడం చేతగాక రైతుల మీద నిందలు వేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.అన్నం పెట్టే రైతు యాచించే స్థితిలో ఉండొద్దని దేశానికే ఆదర్శంగా నిలిచే పథకాన్ని కేసీఆర్ ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తెలంగాణలో వ్యవసాయాన్ని ఒక పథకం ప్రకారం దెబ్బతీసే కుట్ర జరుగుతోందని, మొన్నటి దాకా గుట్టలు, రాళ్లు, డిజిటల్ సర్వే, ఐటీ అంటూ చెప్పి ఇప్పుడు అందరికీ ఇస్తామని చెబుతూ కలెక్టర్ల సమావేశం పెట్టి భారం వారి మీద నెట్టారని అన్నారు. పంటలు పండిస్తేనే రైతుభరోసా ఇస్తాం అంటున్నారని,కాని సాగునీళ్లు ఇస్తేనే భూములు సాగవుతాయన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయం అన్నారు. పంటలు లేకుంటే బోనస్ ఎక్కడిది? మద్దతు ధర ఎక్కడిది, భూమిని నమ్ముకుని కష్టపడే రైతులకు భరోసా ఇచ్చేందుకు ఇన్ని అవాంతరాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కోటి 57 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడిలో ప్రభుత్వం కేవలం 47 లక్షల మెట్రిక్ టన్నులే సేకరించిందన్నారు. ఆ సేకరణలో సన్నవడ్లు కేవలం 16 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే, దానికి కూడా పూర్తి బోనస్ ఇవ్వలేదన్నారు. పంచ పాండవులే మంచం కోళ్ల వలె ముచ్చటగా ముగ్గురు అన్నట్లు, కాంగ్రెస్ పార్టీ పథకాల అమలు తీరు ఉందన్నారు.వందేళ్ల పార్టీ అయిన కాంగ్రెస్ సీనియర్ నేతలు, 'మాకు తెలియదా..? అని మీరే అన్నారని, ఇప్పుడు పథకాలు అమలు చేయమంటే కేసీఆర్ సర్కార్ మీద నెపం నెడుతున్నారని, ప్రశ్నిస్తే, నిలదీస్తే కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. ప్రజల అవసరాలు ఏమిటి? వనరులను ఎలా వినియోగించాలి అన్న ఆలోచన లేకుండా, అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదైందని,అయినా సాగునీళ్లను వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వంలో ఎవరికీ పట్టింపులేదని, రాష్ట్రంలో ఎక్కడా కరెంట్ సరఫరా సరిగ్గా లేదు, వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది సాగునీళ్లు లేవన్న సాకుతో రైతులకు రైతుభరోసా ఇవ్వకుండా ఎగ్గొడితే ఊరుకోం అని హెచ్చరించారు. ఎండాకాలంలో మత్తళ్లు దుంకించిన చరిత్ర కేసీఆర్ దని, భారీ వర్షాలు కురిసినా సాగునీళ్లు ఇవ్వలేని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. రైతులకు ఎగ్గొట్టిన రైతుభరోసా రూ. 17,500 చెల్లించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కలసి కోఆపరేటివ్ ఫెడరలిజం కొనసాగిస్తున్నాయని, కేటీఆర్ మీద పెట్టిన కేసు విషయంలో ఈడీ కేసు దాఖలు చేయడం దానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్‌ను బలహీనపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. అయినా తెలంగాణ ప్రయోజనాలను కాపాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మాత్రమే అన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

తలకొండపల్లి, జనవరి 11 (జనంసాక్షి) : గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని యువత అన్ని క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా వెల్జాల్ ప్రీమియర్ లీగ్ విపిఎల్-11 సీజన్ క్రికెట్ టొర్నమెంట్ ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.అనంతరం క్రీడాకారుడు తల్లోజు మహేష్ చిత్రపటానికి నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..క్రీడలతో మానసిక ఉల్లాసం మరియు స్నేహాభావం ఏర్పడుతుందన్నారు. అనంతరం క్రీడాకారులకు వాణరాసి వెంకటేష్ విఆర్ఎస్ కంస్ట్రక్షన్ వారు సమకూర్చిన క్రీడా దుస్తులను క్రీడా కారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి,మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ అజిజ్,మాజీ ఎంపీటీసీ అంబాజి,ఆర్గనైజర్స్ విష్ణువర్ధన్ యాదవ్,నరేందర్ గౌడ్,ప్రకాష్ గౌడ్, శ్రీనివాసులు, సుదర్శన్, నాయకులు ఆరిఫ్,రాజు, రషీద్, సుధాకర్, అబ్బాస్, యాదగిరి,ఖయ్యూం,రాఘవేందర్ గౌడ్,శ్రీరామ్, ప్రసాద్ గౌడ్,విజయ్ కుమార్,శేఖర్, రాము,క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

ముగ్గులు వేసిన మహిళలను అభినందించిన మంత్రి పొన్నం

హుస్నాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీల కార్యక్రమంలో భాగంగా మహిళలు వేసిన భిన్నమైన ముగ్గులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా భిన్నమైన ముగ్గులను వేసిన మహిళలను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

అన్నదానం మహాదానం...

- కొండా విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, జనవరి 11 (జనంసాక్షి) : అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని... అలాంటి అన్నదానాన్ని సుదీర్ఘకాలంగా తాను కొనసాగిస్తున్నందుకు గొప్ప అనుభూతి లభిస్తుందని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 114 వ వారం చేపట్టిన అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయకుమార్ మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏదైనా సేవా కార్యక్రమాన్ని కొత్తగా ప్రారంభించాలన్న సంకల్పంతో 2023వ సంవత్సరంలో అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని... అది ప్రతి శనివారం కొనసాగుతూ ఈనెల 11వ తేదీ శనివారంతో 114వ వారానికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రతి శనివారం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మందికిపైగా అన్న వితరణ కావిస్తుంటామని, ఎంతోమంది అభాగ్యులు తమ వద్ద పట్టడం అన్నం దొరుకుతుందనే ఆశతో అన్న వితరణ సమయానికి వస్తుంటారని, వారికి అన్నం వడ్డిస్తున్నప్పుడు ఎంతో తృప్తి లభిస్తుందన్నారు. మొదటివారం 100 మందితో ప్రారంభం ఆయిన అన్న ప్రసాద (భోజన) కార్యక్రమం నేడు కనీసం 15 వందలమంది పైచిలుకు తప్పనిసరిగా హాజరయ్యే స్థాయికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాము నిర్వహిస్తున్న కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు, ఆకలి బాధతో ఉన్నవారు పాల్గొని భోజనం చేస్తున్నట్లు హెూప్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

నమ్మకమైన సేవలతో ప్రతి వైద్యునికి గుర్తింపు

గురునానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్లో వైట్ కోట్ సమర్పణ

ఇబ్రహీంపట్నం, జనవరి 11 (జనంసాక్షి) : ఇబ్రహీంపట్నంలోని గురు నానక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్లో శనివారం వైట్ కోట్ సమర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మెడికల్ విద్యార్థులకు వైట్ కోట్ దుస్తులు అందజేయడం జరిగింది. వైట్ కోట్ అనేది ఆరోగ్య రంగంలో సేవలు అందించే ప్రతి వైద్యునికి గుర్తింపు అని నమ్మకం, సమర్థత యొక్క చిహ్నంగా భావించబడుతుందని కార్యక్రమ నిర్వాహకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విద్యాసంస్థల వైస్ చైర్మన్, గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ పాల్గొని నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగంలో తమ కృషిని కొనసాగించాలని, విద్యార్థులు వైద్య విలువలు, నైతిక బాధ్యతలను పెంచుకుంటూ తమ భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని ఈ వేదిక దానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని చెప్పారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మరియు గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయి మాట్లాడుతూ వైట్ కోట్ సమర్పణ కార్యక్రమం మెడికల్ విద్యార్థులు జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని , వైట్ కోట్ దుస్తులు ధరించినప్పటినుండే విద్యార్థులు తమ వైద్య విద్య ప్రవర్తనలో మార్పులు చేసుకుంటారని చెపుతూ ఈ వేడుక ద్వారా వారు సమాజానికి సేవ చేసే బాధ్యతను, వైద్య విద్య పట్ల తమ నిబద్ధతను మరింత బలపరచుకుంటారని అలాగే తమ విద్యాసంస్థ విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించడంలో ఎంతో అంకితభావంతో పనిచేస్తోందని అలాగే నూతన వైద్య విద్యార్థులు సమాజానికి సేవ చేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో గురు నానక్ హెూమియో పతి మెడికల్ కాలేజీ హాస్పిటల్ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ డాక్టర్ రేణుక బి వై ఇతర విభాగ అధిపతులు విద్యార్థుల తల్లితండ్రులు హాజరయ్యారు.

వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల నడిగడ్డ, జనవరి 11 (జనంసాక్షి)
వడ్డే ఓబన్న జీవితం,స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు.వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని, ఆయన యొక్క ధైర్యం, నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి,మనం కూడా తమ మార్గంలో నడిచి,సమాజానికి, దేశానికి సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఏవో వీరభద్రప్ప, బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా..?

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిశోర్ గౌడ్

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ గుండాలు వారిపై భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించి, పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కిశోర్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగే వారిపై దాడులు చేస్తారా ? ప్రజాస్వామ్యమంటే ఇదేనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి జరుగుతుంటే అక్కడ ఉన్న పోలీసులు ప్రేక్ష పాత్ర వహిస్తున్నారని దీనిని బట్టి చూస్తే ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే ఈ దాడి జరిగిందని అర్థమవుతుందని అన్నారు. ఈ దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని కిశోర్ గౌడ్ డిమాండ్ చేశారు.

కుదవ పెట్టిన ఫోన్ అడిగినందుకు దారుణ హత్య

శేరిలింగంపల్లి, జనవరి 11 (జనంసాక్షి) : కుదువ పెట్టిన ఫోనును విడిపించమని కోరినందుకు నలుగురు వ్యక్తుల మధ్య జరిగిన గొడవ దారుణ హత్యకు దారి తీసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మియాపూర్ ఏసిపి జయరాం శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన కేశవ్ బంగర్ బ్రతుకు దెరువు నిమిత్తం నగరానికి వచ్చి హఫీజ్పేట్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అడ్డా కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో హఫీజ్పేట్ లేబర్ అడ్డాకు తరచుగా వచ్చే కర్ణాటక ప్రాంతానికి చెందిన గండే సుమిత్(23), సునీల్ మద్దానికర్(25), ప్రేమ్ సాగర్ నోడికి(24) తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఈనెల మూడవ తేదీ సాయంత్రం కేశవ్ బంగర్ మొబైల్ ఫోన్ ను కుదువ పెట్టి సుమిత్, సునీల్, కేశవ్ మద్యం సేవించారు. మరుసటిరోజు యధావిధిగా అడ్డా కూలీ పనికి వెళ్లి వచ్చిన అనంతరం హఫీజ్పేట్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఓ పార్కులో సుమిత్, సునీల్ మద్యం సేవిస్తుండగా గమనించిన కేశవ్ కోపంగా వెళ్లి తన మొబైల్ ఫోన్ ను తిరిగి ఇప్పించకుండా మద్యం తాగడం ఏంటని వారిని నిలదీయడంతో పాటు మాట మాట పెరగడంతో వారు ఇరువురిని కేశవ్ కొట్టడం జరిగింది. వెంటనే వారు తమ మిత్రుడైన ప్రేమ్ సాగర్ నోడిగి ని పిలిచి జరిగిన విషయాన్ని వివరించారు. దీంతో నిలదీసిన ప్రేమ్ సాగర్ తో సైతం కేశవ్ గొడవ పెట్టుకోవడంతో అతనితో కలిసి తన మిత్రులు ఇరువురు కేశవ ఫై మూకుమ్మడిగా దాడి చేసి సిమెంటు ఇటుకలతో కొట్టి దారుణంగా చంపేశారు. కేసులు సవాలుగా తీసుకున్న మియాపూర్ పోలీసులు మియాపూర్ సిఐ క్రాంతి కుమార్ పర్యవేక్షణలో దర్యాప్తును కొనసాగించి ఆధారాలను సేకరించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణయ్ కేసులో నకిలీ జమానత్‌లు రిమాండ్

- సుభాష్ బెయిల్ కోసం అడ్డ దారిలో యతినిచిన ముగురు అరెస్ట్
- నిందితుల నుండి రెండు బైకులు రెండు స్మార్ట్ ఫోన్లు ఒక కీ ప్యాడ్‌ఫోన్‌లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజ్

మిర్యాలగూడ, జనవరి 11 (జనంసాక్షి) : 2018లో నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగిన పరువు హత్య దేశములోనే సంచలనం సృష్టించింది. ప్రేమ వివాహం చేసుకున్న పెరుమాళ్ళ ప్రణయ్ ను చంపిన కేసులో బీహార్ రాష్ట్రానికి చెందిన సుభాష్ శర్మ ప్రధాన నిందితుడు కావడంతో పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్ చేశారు. పలుమార్లు బెయిల్ కోసం సుభాష్ శర్మ ప్రయత్నించినప్పటికీ పోలీసులు బెయిల్ మంజూరు చేస్తే సాక్షాలు తారు మారవుతాయని కోర్టుకు తెలుపుతూ నిందితుడిని విచారిస్తూ వచ్చారు. ఈ క్రమంలో తనకు బెయిల్ రాదని తెలిసి ఎలాగైనా అడ్డదారిలో బెయిల్ పొంది రాష్ట్ర సరిహద్దులను దాటి వెళ్లాలని పక్కా ప్లాన్ తో కోర్టును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయారు. మిర్యాలగూడ డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు ఫోర్జరీస్ సంతకాలతో పత్రాలు సృష్టించి సుభాష్ శర్మ బైయిల్ కోసం ప్రయత్నించిన నకిలీ జమానత్ దారుల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) : ఇందిరమ్మ ఇండ్ల పథకం , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో అమలు చేసే విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96% కంప్లీట్ చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు , రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి ,రమాదేవి, మైపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్ ,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డి ఈ లు, ఈ ఈ లు , ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహన కొనుగోలుదారులకు శుభవార్త వినిపించింది. విద్యుత్ వాహనాలు (ఎలక్ట్రిక్ వాహనాలు) కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి పూర్తి పన్ను రాయితీ అందిస్తోంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 అమల్లో ఉన్నంత కాలం విద్యుత్ వాహనాలకు రోడ్ ట్యాక్స్ మినహాయింపు వర్తిస్తుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం ఈ నిర్ణయం వర్తించదని ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. రాష్ట్రంలో ఎలక్ట్రికల్ వాహనాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి పన్ను రాయితీ కల్పిస్తున్నారు. ఈ మేరకు రోడ్ ట్యాక్స్ రాయితీ ఇస్తున్నట్లు ఏపీ రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన అనంతరం టీడీపీ కూటమి సర్కారు అనేక పాలసీలు తీసుకువచ్చింది. క్రీడా పాలసీ, నూతన ఇసుక పాలసీ, లిక్కర్ పాలసీ ఇలా అనేక విధానాలను అమల్లోకి తెచ్చారు. సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చింది. ఈ సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ అమలులో ఉన్నంత కాలం ఎలక్ట్రిక్ వాహనాలను మోటారు వాహన పన్ను మినహాయింపు ఉంటుందని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అయితే పూర్తిగా ఎలక్ట్రిక్ ఇంజిన్లు ఉన్న వాహనాలకు మాత్రమే పన్ను రాయితీ ఉంటుందని.. హైబ్రిడ్ నాలుగు చక్రాల వాహనాలకు మాత్రం వర్తించదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. మరోవైపు పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధన వనరుల వాడకం ద్వారా వాతావరణ కాలుష్యంతో పాటుగా ఇంధనాల కొరత తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే ప్రజలను పర్యావరణ అనుకూలమైన జీవన విధానానికి మారాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసే వారికి రాయితీలు అందిస్తున్నారు. ఈ రాయితీల ద్వారా ఈవీల వాడకం పెరుగుతుందని.. దీంతో కర్బన ఉద్గారాల తగ్గుదలతో పాటు ప్రజలకు ఆర్థికంగా కూడా కలిసొస్తుందని భావిస్తోంది. ఈ క్రమంలోనే ప్రజా రవాణా వ్యవస్థలోనూ ఎలక్ట్రిక్ వాహనాల వాడకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపడుతోంది.

ప్రధాని మోదీ యూట్యూబ్ ఆదాయం ఎంతో తెలుసా..

సోషల్ మీడియాలో ప్రధాని మోదీకి ఉండే ఫాలోయింగ్ చూస్తే మైండ్ బ్లాంక్ అవుతుంది. కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు, ఫాలోవర్లు కలిగి ఉన్న ప్రపంచ దేశాల అధినేతల్లో మోదీ ముందువరుసలో ఉంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే తాజాగా ప్రధాని మోదీకి యూట్యూబ్ ఛానల్ ద్వారా ఎంత ఆదాయం వస్తుందో తెలుసా. అది తెలిస్తే అన్ని కోట్లు వస్తుందా అని మీరు నోరెళ్లబెట్టడం ఖాయం.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాజకీయాల్లో చాలా యాక్టివ్‌గా ఉంటారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా ప్రధాని మోదీ ఎన్నో రికార్డులను కొల్లగొట్టారు. ఇక ఆయనకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోవర్ల సంఖ్య కోట్లల్లో ఉంటుంది. ప్రధాని ఏదైనా పోస్ట్ పెట్టారంటే చాలు.. అది కోట్లల్లో లైక్‌లు, షేర్లు, కామెంట్లతో వైరల్ అవుతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అత్యధిక మంది ఫాలోవర్లు కలిగి ఉన్న రాజకీయ నేతగా ఆయన ముందువరుసలో ఉంటారు. ఇక యూట్యూబ్‌లో ప్రధాని మోదీ ఛానల్‌కు ఎంతమంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.. వారి వల్ల ఎంత ఆదాయం వస్తుందో తెలిస్తే షాక్ అవుతారు.

ప్రధాని మోదీకి ఫేస్‌బుక్, ట్విటర్, సహా వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో అకౌంట్లు ఉన్నాయి. అదేవిధంగా ప్రధానమంత్రికి నరేంద్ర మోదీ అనే అధికారిక యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఈ ఛానల్ 2007 అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించారు. ప్రధాని చేపట్టే అన్ని ప్రాజెక్టు ప్రారంభోత్సవాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రధాని మోదీ ఇంటర్వ్యూలతోపాటు ఆయనకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఈ ఛానల్‌లో ప్రసారం చేస్తూ ఉంటారు. అయితే ప్రధాని మోదీ ట్యూబ్ ఛానల్‌కు 26.5 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 20 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్న ఏకైక రాజకీయ నేతగా నరేంద్ర మోదీ తొలి స్థానంలో నిలిచారు. అంతేకాకుండా వ్యూస్, లైక్స్ ద్వారా ఈ నరేంద్ర మోదీ ఛానల్ ప్రతినెలా భారీగా ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఒక %జఱ్ఱ%ఱ్ఱ% విడుదల చేసిన ఒక రిపోర్ట్ ప్రకారం నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ నెలకు 1.89 లక్షల డాలర్ల నుంచి 5.67 లక్షల డాలర్ల మధ్య ఉంటుందని తేలింది. అంటే మన భారత కరెన్సీలో అక్షరాలా రూ.1.62 కోట్ల నుంచి.. రూ.4.88 కోట్లను నెలకు ఆర్జిస్తున్నారు. ఇక నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ ఇప్పటివరకు 29,272 వీడియోలను అప్‌లోడ్ చేసింది. వాటికి మొత్తంగా 636 కోట్ల వ్యూస్ వచ్చాయి.

ఇక ఈ నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసిన చాలా వీడియోలు 40 వేల వ్యూస్ దాటుతున్నాయి. సబ్‌సైబర్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది. అత్యధిక వ్యూస్ కారణంగా నరేంద్ర మోదీ యూట్యూబ్ ఛానల్ భారీ మొత్తంలో ఆదాయాన్ని సంపాదిస్తోంది. ఈ ఛానల్‌లో ప్రతి వారం సగటున 19 వీడియోలు అప్‌లోడ్ అవుతున్నాయి. మరోవైపు.. నరేంద్ర మోదీకి ఫేస్‌బుక్‌లో 48 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉండగా.. ఇన్‌స్టాగ్రామ్ లో 82.7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తర్వాత యూట్యూబ్ సబ్‌స్క్రైబర్స్ పరంగా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనార్ రెండో స్థానంలో ఉన్నారు. జైర్ బోల్సోనార్‌కు 6.4 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉండగా.. మోదీ సబ్‌స్క్రైబర్స్‌తో పోల్చితే ఈ సంఖ్య 4వ వంతు మాత్రమే ఉండటం గమనార్హం.

పోస్టాఫీస్ అద్భుత పథకం..

ఇందులో ఒకటి నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. ఇక్కడ కనీసం నెలకు రూ. 100 పెట్టుబడితో చేరొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మీరు నెలకు రూ. 5 వేలు లేదా రూ. 10 వేలు ఆదా చేయాలనుకుంటున్నారా.? మీరు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న పోస్టాఫీస్ పథకాల్లో నెలకు ఇంత మొత్తం ఇన్వెస్ట్ చేయడం ద్వారా మెచ్యూరిటీకి లక్షల్లో రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. ఇక్కడ చిన్న మొత్తాల్లో డబ్బులు ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీగా రిటర్న్స్ పొందొచ్చు. పోస్టాఫీసు పథకాలు చాలానే ఉన్నప్పటికీ.. అన్నీ వేటికవే ప్రత్యేకతల్ని కలిగి ఉంటాయి. మహిళల కోసం, ఆడపిల్లల కోసం, ఉద్యోగుల కోసం, సీనియర్ సిటిజెన్ల కోసం ఇలా చాలానే పథకాలు ఉన్నాయి. ఇదే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్. దీంట్లో ప్రస్తుతం జనవరి- మార్చి త్రైమాసికానికి గానూ వడ్డీ రేటు 6.7 శాతంగా ఉంది. కనీసం రూ. 100 నుంచి ఇందులో పెట్టుబడులు పెట్టొచ్చు. గరిష్ట పరిమితి ఏం లేదు. సింగిల్‌గా లేదా జాయింట్‌గా ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంది. మైనర్ పేరిట గార్డియెన్ అకౌంట్ తెరవొచ్చు. పదేళ్లు పైబడిన వారు సొంతంగా అకౌంట్ తెరవొ చ్చు. ఎన్ని అకౌంట్లు అయినా ఓపెన్ చేయొచ్చు.అయితే ఇక్కడ పెట్టుబడులపై లోన్ కూడా తీసుకోవచ్చు. అకౌంట్ తెరిచిన మూడేళ్ల తర్వాత ముందస్తుగా అకౌంట్ ఉపసంహరించు కోవచ్చు. ఇక మెచ్యూరిటీ పీరియడ్ ఐదేళ్లుగా ఉంది. అకౌంట్ మెచ్యూరిటీ తర్వాత మరో ఐదేళ్లు పొడిగించు కునే అవకాశం ఉంది. అంటే మొత్తం పది సంవత్సరాలు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఉదాహరణకు మనం ఇందులో నెలకు రూ. 5 వేల చొప్పున ఇన్వెస్ట్ చేస్తే.. 6.7 శాతం వడ్డీ రేటు ప్రకారం.. ఐదేళ్లకు మీ పెట్టుబడి రూ. 3 లక్షలు కాగా.. వడ్డీ రూపంలో రూ. 56,830 వస్తుంది. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే అప్పుడు చేతికి రూ. 8,54,272 వస్తుంది. ఇక్కడ వడ్డీతోనే రూ. 2.54 లక్షలు అందుకోవచ్చు. నెలకు 5 వేలు అంటే.. రోజుకు రూ. 166 చొప్పున ఆదా చేస్తే సరిపోతుంది. ఇదే నెలకు రూ. 10 వేలతో చూస్తే.. ఐదేళ్లకు వడ్డీతోనే రూ. 1.13 లక్షలు అందుకోవచ్చు. అదే మరో ఐదేళ్లు పొడిగిస్తే ఇక్కడ రూ. 5 లక్షలకుపైగా వడ్డీ పొందొచ్చు.

సామాన్యులకు బంపరాఫర్..

ఇంకా దేశంలో క్రమానుగత పెట్టుబడుల్ని మరింత ప్రోత్సహించే దిశగా.. సామాన్య ప్రజలకు అందుబాటులో ఈ పథకాల్ని తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి తెలిపారు. రూ. 250 సిప్ తేనున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దీంట్లో కనీసం రూ. 500 తో సిప్ చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటికీ రూ. 500 అంటే చాలా మందికి, చిన్న చిన్న పనులు చేసుకునే వారికి కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ను మరింత ప్రోత్సహించేందుకు.. సామాన్య ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు సెబీ చీఫ్ మాధవి పురి చెప్పారు. ఇందుకోసం త్వరలోనే రూ. 250 సిప్ చేసే వీలు కలుగుతుందని .. వీలైనంత త్వరలోనే దీనిని తీసుకొస్తామని ఆమె గతంలో చెప్పగా మరోసారి పునరుద్ఘాటించారు. అతిత్వరలోనే రూ. 250 సిప్ ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. తక్కువ సిప్‌తో కూడా లాంగ్ రన్‌లో ఎక్కువ రాబడి అందుకునే అవకాశం ఉంటుంది. ఇంకా చిన్న, మధ్య స్థాయి కంపెనీల బోర్డు ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చే సమయం తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు మాధవి పురి.ఇష్యూలకు అనుమతులు ఇచ్చేందుకు సెబీకి 3 నెలల సమయం పడుతుందని.. టెక్ టూల్స్‌ను మరింత వినియోగించి సమయం తగ్గిస్తామని శుక్రవారం రోజు సెబీకి చెందిన నిర్వహించిన సదస్సులో ఆమె వెల్లడించారు. మరోవైపు మ్యూచువల్ ఫండ్ సంస్థల కొత్త ఆఫర్లకు కూడా వేగంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాక్ మార్కెట్స్ రూ. 14.27 లక్షల కోట్ల మేర సమీకరించనున్నట్లు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సమీకరించిన రూ .11.8 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 9 నెలల్లో మొత్తం మీద రూ. 10.7 లక్షల కోట్ల వరకు సంస్థలు సమీకరించాయని.. జనవరి- మార్చితో కలిపి రూ. 14.27 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారామె. ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. కనీసం రూ. 500 సిప్ చేసే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇలా పెట్టుబడులు పెట్టినా కూడా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందుకునేందుకు అవకాశం ఉంది. ఇక్కడ ప్రధానంగా కాంపౌండింగ్ ఎఫెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంటుంది.

21 మండలాలకు కొత్త అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ లను ప్రకటించిన బిజెపి

బిజెపి మరింత బలోపేతం చేసే దిశలో నూతన మండల అధ్యక్షుల ఎంపిక.

సామాజిక సమీకరణలు, అందరి అభిప్రాయాల సేకరణ, ఆమోదంతోనే నూతన మండల అధ్యక్షుల నియామకం.

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు.

కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లా పార్టీ 21 మండలాలకు శనివారం రోజున కొత్త అధ్యక్షులు , డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లను నియమించింది. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముఖ్య సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల పరిశీలకులు సంకినేని వెంకటేశ్వరరావు కొత్త మండల అధ్యక్షులు, డిస్టిక్ కౌన్సిల్ మెంబర్ల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రధానంగా మండల అధ్యక్షుల నియామకం విషయంలో అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముందుగా బూత్ కమిటీ, క్రియాశీలక సభ్యులు, మండల సీనియర్ నాయకుల అభిప్రాయాలు, జిల్లా కు చెందిన ముగ్గురు సీనియర్ నేతలతో త్రిసభ్య కమిటీని ఏర్పాటుచేసి , కోర్ కమిటీ నిర్ణయం, రాష్ట్ర పార్టీ సూచన మేరకు కొత్త అధ్యక్షుల ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కొత్త అధ్యక్షుల నియామకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పార్టీ పదవులు రాని వాళ్ళు ఎవరు నారాజ్ కావద్దని, కమిటెడ్ తో పనిచేసే వారికి పార్టీలో పుష్కలమైన అవకాశాలు ఉంటాయన్నారు. పార్టీ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకునే దిశలో నిరంతరం పనిచేయాలని, ముఖ్యంగాపార్టీ బలోపేతం కోసం తగిన కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కొత్త మండల అధ్యక్షులు మండల , కమిటీ , మోర్చా ల నిర్మాణాన్ని పూర్తిచేసి , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు , మేకల ప్రభాకర్ యాదవ్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకట్ రెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ ,జిల్లా ఎన్నికల ఇంచార్జ్ గుర్రాల వెంకట్ రెడ్డి , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , జిల్లా కార్యదర్శి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మండల కొత్త అధ్యక్షులు వీళ్లే

కరీంనగర్ రూరల్ మాడిశెట్టి సంతోష్ , కొత్తపల్లి జోన్ ముతూనూరి హరీష్, కొత్తపల్లి రూరల్-కుంట తిరుపతి, కరీంనగర్ సౌత్ జోన్ -బండారు గాయత్రి, మానకొండూరు-కంది రాజిరెడ్డి, శంకరపట్నం-ఏనుగుల అనిల్, బెజ్జంకి-కొలిపాక రాజు, ఇల్లంతకుంట-భూమల అనిల్, గన్నేరువరం-తిప్పర్తి నికేష్, హుజురాబాద్ టౌన్ - తూర్పాటి రాజు, జమ్మికుంట టౌన్ -కోలకాని రాజు (రవి ప్రసాద్), ఇల్లందకుంట-బైరెడ్డి రమణారెడ్డి, వీణవంక -బత్తిని నరేష్ గౌడ్, కమలాపూర్ - ర్యాకం శ్రీనివాస్, చొప్పదండి టౌన్-చిల్ల శ్రవణ్ కుమార్, చొప్పదండి రూరల్-మొగిలి మహేష్, రామడుగు-మోడీ రవీందర్, గంగాధర-పంజాల ప్రశాంత్ గౌడ్, బోయిన్పల్లి-ఈదపల్లి పరుశురాం, మల్యాల -గాజుల మల్లేశం, కొడిమ్యాల -బండ నరసింహారెడ్డి లతోపాటు డిస్టిక్ కౌన్సిల్ మెంబర్లు గా పండి శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ వేముల, వేముల అనిల్ కుమార్, అడిచర్ల రాజు, అప్పాని తిరుపతి, దాసరపు నరేందర్, బుర్ర మల్లేశం , బత్తిని సాయి గౌడ్, అరికంతాపు అంజిరెడ్డి, రావుల వేణు, దొంతుల రాజకుమార్, గుత్తికొండ రాంబాబు, దాసరి భాస్కర్, బండారి సుధాకర్, గుండేటి శివకుమార్, గొల్ల గట్టయ్య, ఉప్పు శ్రీనివాస్, సదాల భాస్కర్, ఊదరి నరసింహాచారి, సంగాని రవి, చల్ల శ్రీనివాస్ రెడ్డి లు నియమితులయ్యారు.

లొంగిపోయిన మావోయిస్టు నేత సోమయ్య

అనారోగ్య సమస్యలే కారణం..

పునరావాసం కల్పిస్తాం : జయశంకర్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

సీపీఐ మావోయిస్టు నేత, జిల్లా కమిటి కార్యదర్శి, వ్యవసాయ విభాగం ఇంచార్జి, సౌత్ బస్తర్ డివిసి, డికెఎస్ జడ్ సి గా పని చేస్తున్న మచ్చ సోమయ్య(62) అలియాస్ సమ్మయ్య, అలియాస్ సురేందర్, అలియాస్ సతీష్ శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటుతో సోమయ్య 32 ఏళ్ల అజ్ఞాత జీవితానికి తెర పడినట్లయింది. అనారోగ్య సమస్యల కారణంగానే సోమయ్య పోలీసులకు లొంగిపోయారు. సోమయ్య పై రూ. 8 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ చెప్పారు.

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండలం, పంబాపూర్ గ్రామానికి చెందిన మచ్చ సోమయ్య అప్పటి మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శి గాలి ఆగయ్య అలియాస్ జనార్దన్ మాటలకు ఆకర్షితుడై 1990 లో సీపీఐ(ఎంఎల్) పిడబ్ల్యుజి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అయిన రైతు కూలీ సంఘంలో చేరాడు. 1992 లో ఆయనను భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేయగా, జైలు నుండి విడుదలైన తర్వాత, 1993 లో పెద్దారెడ్డి అలియాస్ వెంకన్న నేతృత్వంలోని మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో పార్టీ సభ్యునిగా చేరాడు. 1995 లో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొందారు. 1998లో మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో కూకాటి వెంకటి అలియాస్ రమేష్, అలియాస్ వికాస్ నేతృత్వంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేశారు. 2003 లో డివిజనల్ కమిటీ మెంబర్ గా పనిచేశాడు. అదే ఏడాది మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కి కార్యదర్శిగా నియమించబడ్డాడు. ఉత్తర తెలంగాణలో అణచివేత కారణంగా, వారు 2007 లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యం అయిన తమ షెల్టర్ జోన్ కు మారారు. 2007 లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ నుండి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి బదిలీ అయ్యాడు. అదే ఏడాది సౌత్ బస్తర్ డివిసి, డికెఎస్ జడ్ సి జనతన్ సర్కార్ లో వ్యవసాయ విభాగం (కృషి విబాగ్) బాధ్యతలు

చేపట్టాడు. సౌత్ బస్తర్ ప్రాంతంలో ఆదివాసీల వ్యవసాయ పద్ధతుల పెంపునకు కృషి చేశాడు. చెరువులను తవ్వడం ద్వారా నీటిపారుదల నీటి వనరులను అభివృద్ధి చేశాడు, జనతన్ సర్కార్ సభ్యులతో కూడిన చిన్న నీటి నిల్వలను సృష్టించాడు. సౌత్ బస్తర్ డీవీసీ ప్రాంతంలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు జనతన్ సర్కార్ కార్యకర్తల సహకారంతో దాదాపు 200 బోర్‌వెల్ లను తవ్వించాడు. సోమయ్య మూడు దశాబ్దాలు సుదీర్ఘ కాలం పాటు అజ్ఞాతంలో ఉండి వివిధ స్థాయిల్లో ఉద్యమంలో పనిచేశాడు.

జనజీవన స్రవంతిలో కలవాలి : ఎస్పీ

లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని, రివార్డులు అందజేస్తామని, నిషేధిత మావోయిస్టు పార్టీ నేతలందరు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మావోయిస్టు నేత మచ్చ సోమయ్య లొంగిపోయినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆయన పేరున ఉన్న రూ.8లక్షల రివార్డును కూడా అందజేశారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మావోయిస్టు నేతలు లొంగిపోవాలని, వారికి పునరావాసం కల్పిస్తామని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు,

ఓర్వలేకనే బురద రాజకీయాలు

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి).

ప్రజల మన్నలను పొందుతూ పార్టీలకతీతంగా కృషి చేస్తుంటే ఓర్వలేక కంది శ్రీనివాస్ రెడ్డి బురద రాజకీయాలు చేస్తున్నాడని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఆయన తన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నానని ప్రజలకు జవాబుదారీగా ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలని ఆయన అన్నారు అదిలాబాద్ లో నా ఇల్లు తప్ప అన్ని భూములు కబ్జా చేసినట్లుగా ఆరోపించారంటేనే అందులో ఎంత నిజముందో అర్థం అవుతుందని ఆయన అన్నారు అక్రమంగా ఆస్తులు కూడా పెట్టుకున్నారని అనడంలో అర్థం లేదని కష్టపడి ఆస్తులు సంపాదించుకోవడం కూడా తప్పేనా అని ఆయన ప్రశ్నించారు ఎన్నికల సమయంలో జోగు రామన్న నేను ఒకటే అని దుష్ప్రచారం చేసిన ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించారని ఆయన అన్నారు బీసీ బిడ్డగా రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేక దురుద్దేశంతో అవమానించే రీతిలో మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. అఫిడవిట్ లో తప్పులు ఉన్నాయని కూడా ఆరోపించారు. హై కోర్ట్ లో కేసు ఉండే. నేను ఎక్కడైనా తప్పు చేసినట్లు ఉంటే పూర్తి విచారణ జరపాలి. పదేళ్ల కిందట నాకున్న కంపెనీలలో షేర్ల గురించి అఫిడవిట్ లో రాశాము. నా చుట్టుపక్కల ఉన్నవారికి భూములు ఉండొద్దా అనిప్రశ్నించారు.

చచ్చినా బతికినా బీజేపీ పార్టీలో ఉంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తో నేను మాట్లాడితే కంది ఓర్వలేక ఓర్వలేక పోతున్నారు. రాజకీయా ల్లో హుందాగా ఉండాలని నోరు జాగ్రత్తగా అదుపులో పెట్టుకుని హెచ్చరించారు... కార్యక్రమంలో పార్టీ నాయకులు. జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం నాయకులు ఆదినాద్. నగేష్ రత్నాకర్ రెడ్డి రమేష్ వేణుగోపాల్. లాలా మున్నా ఆకుల ప్రవీణ్ .సోమరవి. జోగు రవి రాజేష్ రఘుపతి శ్రీనివాస్ సుభాష్ దయాకర్. రాష్ట్ర పాల్ బోయర్ విజయ్ భీమ్చంద్ రెడ్డి రవి రెడ్డి వేద వ్యాస్ మహేందర్.. తదితరులు ఉన్నారు

గ్రామసభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీముల ఏర్పాటు తో పాటు, గ్రామ సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీముల ఏర్పాటు, గ్రామ సభల షెడ్యూల్ తయారు చేయు అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణశాఖ, మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి లబ్ధిదారులకు ఈ నాలుగు పథకాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. 16 నుండి 20 వరకు వివరాలు సేకరించి, 24 వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలని తెలిపారు. 25, 26 తేదీల వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, గృహ నిర్మాణశాఖ పిడి లోక్యానాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

పట్టబాద్రులను కలుసుకుంటూ.. సమస్యలు తెలుసుకుంటూ..

మార్నింగ్ వాకర్స్‌తో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :

కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నారు. శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని, నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్, శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు, వంగ హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపండి

జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు కాబోతోంది

వేములవాడను ప్రసాద్ స్కీం కింద చేర్చబోతున్నాం..

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 11 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో శనివారం దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ,స్థానిక మున్సిపల్ ఛైర్మన్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా కలెక్టర్ ను కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసినోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినోళ్లపై ఉక్కుపాదం మోపండి. మీ వెంట నాతో సహా వేల మంది అండగా ఉంటామన్నారు. ఈ విషయంలో మీరు ముందుకు పోవాలని రాష్ట్ర యంత్రాంగాన్ని కోరారు. కేవలం నాలుగేళ్లలోనే నా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు,

మహిళలు, వృద్ధుల సంక్షేమం కోసం రూ100 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినమన్నారు. అతి త్వరలోనే వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతమన్నారు. కేంద్రం నుండి అవసరమైన నిధులన్నీ తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.గత పాలకులు ప్రశ్నించే గొంతులను నొక్కారని ఆవేదన చెందారు. రాజన్న ఆలయానికి ప్రసాదం స్కీం కింద ఏటా రూ.50 కోట్లు ఇప్పించలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కోరారు.

నేడు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవం

కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, కరినగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు మకర సంక్రాంతి ఉత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలాక్ హనుమండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ గురుద్వార గ్రంధి సర్దార్ జస్బీర్ సింగ్, వక్తగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జి హాజరవుతారని పేర్కొన్నారు. హిందూ బంధువులు, స్వయం సేవకులు మకర సంక్రాంతి ఉత్సవంలో కుటుంబాలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు

డాక్టర్ బి రవీంద్ర నాయక్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్.

వరంగల్ బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి)

వరంగల్ జిల్లా ఐఎంఏ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఐఎంఏ హాల్ వరంగల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి రవీంద్ర నాయక్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది. ముందుగా సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి, తోటి ఉద్యోగ బృందంతో సమన్వయంగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని దానిని సరిదిద్దుకొని జాతీయ, రాష్ట్రీయ, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి ,తగిన ఫలితాలు రాబట్టాలని వివరించారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు , ఇమునైజేషన్, లెప్రసీ ,టీబి ,మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారని తెలిపినారు. వారు వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని వివరించారు. డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అందరము సమన్వయంతో పని చేస్తామని, మీరిచ్చిన సూచనలను సిబ్బందికి వివరించి ఉన్నత ఫలితాలు రాబట్టి ఆరోగ్య జిల్లాగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి, డిపీఎంవోస్ పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇల్లు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన

రేగొండ,జనవరి 11(జనం సాక్షి):

రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో.. అట్టి సందేహాన్ని నివృతి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన రోజు నుండి కేవలం 20 రోజుల్లోనే అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కృష్ణయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల ప్రతినిధి సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్, కొడవటంచ ఆలయ చైర్మన్ బిక్షపతి,నాయకులు ఉమేష్ గౌడ్, పున్నం రవి,మేకల బిక్షపతి,మైస బిక్షపతి, సాబీర్,వీరబ్రహ్మం,వినోద్,కిరణ్, క్రాంతి కుమార్, నీరటి భద్రయ్య, బటిక బాబు,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు కు 3.00 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. ఓదెలు నిమ్స్ ఆస్పత్రిలో గుండె సర్జరీకి సంబంధించి అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.00 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

భారీ బందోబస్తు మధ్య చెక్కుల పంపిణీ

పోలీసులతో నా ఫైట్ కాదు, రేవంత్ రెడ్డితో నాఫైట్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్, జనవరి 11 (జనం సాక్షి):

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, కేసులకు భయపడేదిలేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో 113 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పొడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మేనమామలా మంచి ఉద్దేశ్యంతో 50వేల రూపాయలతో లక్షా నూటపదహారు రూపాయలకు పెంచి తెలంగాణ ఆడబిడ్డలకు అసరయ్యారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు బంగారమిస్తమని మహిళల సెంటిమెంట్ను ఆసరాగా చేసుకొని హామీలిచ్చి ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ప్రతీ మహిళకు 2500 రూపాయలు అందించే వరకు ఎన్ని కేసులు పెట్టినా వెనుకాలేదిలేదన్నారు. గర్భిణీలకు ఉచితంగా డెలివరీ చేసి బిడ్డకు కేసీఆర్ కిట్టు ఇచ్చి, మగబిడ్డ పుడితే రూ.12000, ఆడబిడ్డ పుడితే రూ.13000 ఇచ్చి కేసీఆర్ హయాంలో ఆడబిడ్డను ఇంటికి సురక్షితంగా ప్రభుత్వ వాహనంలో పంపేవారు. కనీ, ఇప్పుడు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు లేక పేదవారు ప్రభుత్వాసుపత్రికి దూరమవుతున్నారని అన్నారు. ఇప్పుడు కేసీఆర్ కిట్ అందడం లేదన్నారు.పథకానికి కేసీఆర్ పేరు పెట్టడం నచ్చకపోతే, పేరు మార్చుకొని అందిచాలని ప్రభుత్వాన్ని కోరారు. పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను, ఆపడం వల్ల పేద ప్రజలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. న్యూట్రిషన్ కిట్లు అందడంలేదన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే మంచి పథకాలను ఆపొద్దన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తన ఫోన్ను ట్యాపింగ్ చేస్తున్నారని, నా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్తే తనపైనే కేసు పెట్టారని అన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తనపై 30 కేసులు పెట్టారని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా హుజూరాబాద్ గడ్డ నీళ్లు తాగిన బిడ్డగా, భయపడేది. లేదన్నారు. ప్రాణాలు పోయినా ప్రజలకు అన్యాయం జరుగుతే ఊరుకునేది లేదన్నారు. %×% సీఆర్ఆర్,ఎంఆర్ఆర్ గ్రాంట్ల నిధులను 113 నియోజవర్గాల్లో సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్ల, హుజూరాబాద్, కరీంనగర్ 5 నియోజకవర్గాలకు నిధులు ఇవ్వొద్దని సీఎం చెపుతున్నారని అన్నారు. 40 కోట్ల నిధులకు ప్రపోజల్ పెడితే, ఇప్పటిదాక ఇచ్చింది లేదన్నారు. తను ఇచ్చిన ఎన్నికల హామీల ప్రకారం హుజూరాబాద్ నియోజకవర్గానికి వెయ్యి కోట్ల నిధులను జేసీఆర్ ప్రభుత్వం అధికారంలో లేకపోవడం వల్ల తీసుకురావడం లేదన్నారు. నిధుల కోసం తొక్కని గడప, కలవని మంత్రి లేడని అన్నారు. నిధులు ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని విడిచి పెట్టేది లేదన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధే ఇప్పుడు చూస్తున్న అభివృద్ధన్నారు. ప్రజలకు ఏ అవసరాలున్నా తన వద్దకు రావాలని ప్రజలకు సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కంచెల రాజ్యం లేదని, పూర్తిగా కంచెలతో రాజ్యం నడిపిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పోలీసులతో నా ఫైట్ కాదని, ప్రభుత్వంతో రేవంత్ రెడ్డితోనే నాఫైట్ అని ఆయన తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పోలీసులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయమని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు సైతం సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించుకున్నానని చెప్పారు. త్వరలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రారంభానికి ప్రజలందరినీ ఆహ్వానిస్తానని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఇస్తానన్న తులం బంగారం ఇచ్చే వరకు, మహిళలు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత, మున్సిపల్ చైర్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

వరంగల్ ప్రతినిధి, జనవరి 11(జనంసాక్షి)

ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు. 16వ నుండి 18వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీ వరకు సమర్పించాలన్నారు. 21వ నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌తో డేటాను సక్రమంగా పరిశీలించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డిఎస్ఓ కిష్టయ్య, గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి)

రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయింది అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జైన మండలం బోరాజ్ గ్రామం వద్ద జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. ఈ దర్నా లో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న రైతులకు మద్దతుగా రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. దీంతో రాస్తారోకో వద్ద పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాటకు దారితిసింది. ఈసందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యిందన్నారు. కేవలం సాగులో ఉన్న భూములకే రైతుబంధు ఇస్తాననడం రాళ్లు రప్పలు వంటి భూములకు ఇవ్వమని రైతుల దబ్బులను ఎగ్గొట్టే ఆలోచన చేయడం సమంజసం కాదన్నారు. వెంటనే రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, మార్కెట్టి గోవర్ధన్, లింగారెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్యూరిఫికేషన్ ప్రక్రియ

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు సమర్ధవంతంగా అమలు

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి, జనవరి 11(జనంసాక్షి).

కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డిఓ లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపిఓ లు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిపి మేడం నన్ను కాపాడండి..

ఆర్మూర్ జనవరి 11 (జనం సాక్షి)

వరుసగా రెండోసారి పైపులైన్లు ధ్వంసం. మామ,తోటి కోడలితో ప్రాణహాని ఉంది.

: ఆర్మూర్ మండలంలోని గోవింద్ పేట గ్రామంలో భూమి విషయంలో కక్ష సాధింపు కాస్త పంట నష్టంగా మారు తుందివేల్పూర్ మండలం సాయంపేట పరిధిలో ఉన్న అంతిరెడ్డి అలేఖ్యకు గల భూమిని గత కొన్ని రోజుల క్రితం మొక్కజొన్న పంటను మామ, తోటి కోడలు ధ్వంసం చేసి సుమారు 6 లక్షలు నష్టపోయానంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.పోలీసులు వారిపై కేసు కూడా నమోదు చేశారు.మళ్ళీ శనివారం అంతిరెడ్డి అలేఖ్య మొక్కజొన్న పంటను మధ్యాహ్నం సాగు చేస్తుండగా తోటి కోడలు విజయ పలువురిని వెంటపెట్టుకొని అక్రమంగా తన భూమిలోకి చొరబడి సాగు పారకుండా రెండోసారి పైపులైన్లను ధ్వంసం చేసిందని వాపోయింది.మొక్కజొన్న పంటను సాగు చేస్తున్న ప్రాణ భయంతో బయటకి రాలేకపోయానని ఆవేదన వ్యక్తం చేసింది. తదుపరి 100కు డయల్ చేసి ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.నాలుగు సంవత్సరాల క్రితం భర్త చనిపోయి,ఇద్దరు ఆడపిల్లలతో జీవనం కొనసాగిస్తున్న నన్ను మామ అంతిరెడ్డి నర్సయ్య, తోటి కోడలు విజయ భూ తగాదాలు పెంచుతూ చిత్రహింసలకు గురి చేస్తున్నారని తెలిపింది.మామ తోటి కోడలితో ప్రాణహాని ఉందని,పలుమార్లు పోలీసులకు విషయాన్ని తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. సిపి మేడం నన్ను కాపాడి, సరైన న్యాయం చేయాలంటూ చేతులెత్తి వేడుకుంటుంది.

ప్రజలకు సత్వర న్యాయం జరగాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి

చేర్యాల, జనవరి 11 (జనంసాక్షి) :

ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని, నేడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ప్రారంభం కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్, సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.

ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జి, జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి తరం పిల్లలను విద్యా క్రమశిక్షణతో పెంచాలి

భవిష్యత్ లో ఆర్టిఫిషియన్ ఇంటలిజెన్స్ న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర

రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి

చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టు ప్రారంభం

మరింత పడిపోయిన రూపాయి విలువ

ప్రధాని మోడీ సమాధానం చెప్పాలన్న ప్రియాంక

న్యూఢిల్లీ: అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12 జనవరి 2025

సంక్రాంతికి ఊరెళ్లిన పట్నంవాసులు

- జాతీయ రహదారులపై వాహనాల బారులు
- టోల్‌గేట్ల వద్ద గంటలతరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయా మార్గాల్లో పంపించిన పోలీసులు
- మెట్రో రైళ్లు ఫుల్..బస్టాండ్లు కిటకిట

హైదరాబాద్/విజయవాడ, జనవరి11 (జనంసాక్షి) : సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూకట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్–విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళ్తున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దుల్లాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

సంక్రాంతి ఛార్జీల దోపిడీని సహించం

- ప్రైవేట్ ట్రావెల్స్‌కు మంత్రి పొన్నం హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికులను ఇబ్బంది పెడితే సహించబోమని, బస్సులను సీజ్ చేస్తామని ప్రైవేటు బస్సుల యజమానులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. అదనపు ఛార్జీల పేరిట ప్రయాణికులను దోపిడీకి గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెగ్యులర్ ఛార్జీలనే వసూలుచేయాలని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 'ప్రైవేటు బస్సుల యజమానులు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలి. ఆర్టీసీ అధికారులు రహదారులపైనే ఉండి తనిఖీలు చేపట్టాలి. సంక్రాంతి పండగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ 6,432 ప్రత్యేక బస్సులు నడిపిస్తోంది. అవసరమైతే మరిన్నింటిని నడిపేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు. ప్రయాణికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. 'పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించినా, సరకు రవాణా చేసినా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై చర్యలు తప్పవు. ఈ విషయమై వారం రోజుల పాటు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాం. ప్రైవేటు బస్సులపై ఇప్పటికే 150 కేసులు నమోదు చేశాం' అని వివరించారు.

కబ్జా భూముల్లో దివ్యాంగుల కాలనీ కట్టాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సిరిసిల్ల, జనవరి11 (జనంసాక్షి) : ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు కొంపలు ముంచారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపణలు చేశారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టాలని డిమాండ్ చేశారు. రాజన్నసిరిసిల్ల పర్యటనలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇష్టాను రీతిన మాట్లాడితే సమాజం గుర్తించదని, పదవి ప్రజలు పెట్టిన భిక్ష అని బండి సంజయ్ తెలిపారు. ధరణితో ఓ కుటుంబం లాభపడిందని, కబ్జా భూములు స్వాధీనం చేసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేయొద్దని ఆయన కోరారు. ఈ విషయంలో మా సహకారం ఉంటుందని బండి స్పష్టం చేశారు.

యువకుల మృతి ఘటనపై కవిత దిగ్భ్రాంతి

హైదరాబాద్, జనవరి11 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు మృతి చెందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా ఉండేందుకు జలాశయాల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఇవాళ ఉదయం కొండపోచమ్మ సాగర్ చూసేందుకు వచ్చారు. అక్కడ చాలాసేపు సరదాగా గడుపుతూ వీడియోలు తీసుకున్నారు. ఈ క్రమంలో సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తుండగా వారంతా డ్యామ్‌లో పడి గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారిని రక్షించే ప్రయత్నాలు చేశారు. కానీ అప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. మిగిలిన ఇద్దరిని సురక్షితంగా కాపాడగలిగారు.

సంక్రాంతి పండుగ దష్ట్యా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) : సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లను నడిపించేందుకు చర్యలు చేపట్టింది. 26 అదనపు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ అదనపు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లి నుంచి విశాఖకు, సికింద్రాబాద్ బెంగళూరు మధ్య అదనపు రైళ్లను నడపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి – విశాఖ మధ్య జనసాధారణ్ అన్ రిజర్వుడ్ రైళ్లను నడుపుతోంది. చర్లపల్లి నుంచి విశాఖకు ఈనెల 11, 13, 16, 18, 20, 25 తేదీల్లో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయల్దేరి విశాఖకు రాత్రి 10 గంటలకు చేరుకోనున్నాయి. విశాఖ నుంచి చర్లపల్లికి ఈ నెల 10, 12, 15, 17, 20, 25 తేదీల్లో రైళ్లు నడవనున్నాయి. విశాఖ నుంచి సాయంత్రం 6.20కి బయల్దేరి ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుకోనున్నాయి.

బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా

నల్లగొండ, జనవరి 11 (జనంసాక్షి) : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించబోయే బీఆర్ఎస్ మహా రైతు ధర్నా వాయిదా పడింది. సంక్రాంతి పండుగ ప్రయాణాలు, విజయవాడ – హైదరాబాద్ హైవేపై ట్రాఫిక్ రద్దీతో పాటు తదితర కారణాలతో పండుగ తర్వాత మహాధర్నా నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతోపాటు రైతు రుణమాఫీ, రైతుభరోసా మోసాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇప్పటికే రైతు భరోసా కుదింపుపై ఉమ్మడి నల్గగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు కొద్దిరోజులుగా ఆగ్రహంతో రోడ్లపైకి వస్తున్నారు. రైతుల ఆందోళన, ఆవేదనకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగుతున్నారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్న డిమాండ్‌తో ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నాకు పిలుపునిచ్చారు. ఈ రైతు మహాధర్నాకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పార్టీ ప్రకటించింది. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మహాధర్నాకు ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ.. సంక్రాంతి పండుగ రద్దీ, ఇతర కారణాల వల్ల వాయిదా వేశారు.

ప్రశ్నిస్తే జైలుకెళ్లలా?

- ప్రజాస్వామ్యంలో సీఎం రేవంత్ చర్యలు సబబు కాదు
- మాజీ మంత్రి దయాకర్‌రావు

జనగామ, జనవరి 11 (జనంసాక్షి) : సీఎం రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యంతో మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్‌లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కావురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్‌లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్సీ కవితపై వేటు

- డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- అక్రమ వసూళ్లు, సిబ్బంది వద్ద చేతివాటంపై ఆరోపణలు

నల్లగొండ, జనవరి 11 (జనంసాక్షి) : అక్రమ వసూళ్లు, కిందిస్థాయి సిబ్బంది వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలపై నల్లగొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్సీ కవితపై వేటు పడింది. గంజి కవితను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత స్థానంలో శ్రీనివాస్ రావుకు పోస్టింగ్ ఇచ్చారు. సమగ్ర విచారణ అనంతరం కవితపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్రమాలు, వసూళ్లకు పాల్పడుతున్నారని కవితపై ఆరోపణలు ఉన్నాయి. సొంత సిబ్బంది నుండి సైతం భారీగా వసూళ్లు చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గత 15 రోజులుగా కవిత అక్రమాలపై రాష్ట్ర నిఘా విభాగం దృష్టి పెట్టింది. రేషన్, గుట్కా మాఫీయా నుంచి అక్రమ వసూళ్లు, కింది స్థాయి సిబ్బంది వద్ద కూడా చేతివాటం ప్రదర్శించినట్టు నిర్ధారణ అయినట్లు సమాచారం. కవిత అక్రమాల్లో ఒక ఎస్ఐ, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక హెడ్ కానిస్టేబుల్ పాలుపంచుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కవిత షాడో టీమ్ పైనా విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణలో విస్తుపోయే నిజాలు వెల్లడవుతున్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లాకు 2017 సంవత్సరంలో డీఎస్పీ కేడర్ అధికారిగా పోస్టింగ్‌పై వచ్చిన గంజి కవిత ఏడేండ్లుగా ఇక్కడే విధులు నిర్వర్తిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్లకుండా తన పలుకుబడిని ఉపయోగించి తిష్ఠ వేశారు. ఈ క్రమంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఇతర పోలీస్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు మూడు నెలలకు ఒక అధికారిపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు రిపోర్ట్‌లు ఇస్తూ తాను నిజాయితీ గల అధికారిగా వారిని నమ్మించి మన్ననలు పొందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. నల్లగొండ, సూర్యాపేట రెండు జిల్లాలకు ఉన్నతాధికారిగా ఉంటూ ప్రభుత్వం నుంచి పోలీస్ సిబ్బందికి వచ్చే అలవెన్స్‌లు, ఇతర గ్రాంట్లను వారికి ఇవ్వకుండా కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటెలిజెన్స్ శాఖ నుంచి జిల్లాకు ప్రతి నెలా రూ. 35 వేలు ఎస్ఆర్ రూపంలో రెండు జిల్లాలకు కలిసి రూ.70 వేలు కేటాయిస్తుండగా, గత ఐదు సంవత్సరాల నుంచి సిబ్బందికి ఇవ్వకుండా ఆ అధికారే తీసుకుంటున్నట్లు సమాచారం. నాలుగు సంవత్సరాల క్రితం సదరు ఆఫీసర్‌కు బిడ్డ పుట్టడంతో పుట్టిన రోజు సందర్భంగా ఏటా నాలుగు తులాల చొప్పున ఇప్పటివరకు పదహారు తులాల బంగారం రెండు జిల్లాల సిబ్బంది నుంచి వసూలు చేసినట్లు లేఖలో ఆరోపించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా పోటీ

శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్

ముంబై, జనవరి 11 (జనంసాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తెలిపారు. 'ఇండియా' బ్లాక్, మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) పొత్తులు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల వరకేనని అన్నారు. 'ఒక కూటమిలో వ్యక్తిగత పార్టీల కార్యకర్తలకు అవకాశాలు లభించవు. ఇది సంస్థాగత వృద్ధిని అడ్డుకుంటుంది. ముంబై, థానే, నాగ్‌పూర్, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్, పంచాయతీ ఎన్నికల్లో మా సొంత బలంతో పోటీ చేస్తాం' అని స్పష్టం చేశారు. కాగా, శివసేన (యూబీటీ) భాగమైన ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌పై ఆయన మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. 'ఇండియా బ్లాక్‌కు కన్వీనర్‌ను కూడా మేం నియమించలేకపోయాం. ఇది మంచిది కాదు. కూటమిలో అతిపెద్ద పార్టీ కాంగ్రెస్. సమావేశం ఏర్పాటు చేయడం ఆ పార్టీ బాధ్యత' అని ఆయన అన్నారు. మరోవైపు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏ ఓటమిపై నిందలు వేస్తున్న కాంగ్రెస్ నేత విజయ్ వాడేట్టివార్‌పై సంజయ్ రౌత్ మండిపడ్డారు. ఏకాభిప్రాయం, రాజీపై నమ్మకం లేని వారికి కూటమిలో ఉండే హక్కు లేదని విమర్శించారు.

పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

- పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్

విజయవాడ, జనవరి11 (జనంసాక్షి) : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కల్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్, ÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు. పుస్తకం ఇవ్వాలంటే తన సంపద ఇచ్చినంత మదనపడతానని.. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే..

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370